DATE: 08-01-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 261

పేజీలు - 10
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం

08 జనవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,





సంక్రాంతికి ఆర్టీసీ అదనపు బస్సులు
అదనపు ఛార్జీలు లేకుండానే ఏర్పాటు

4లో



నాలా ముంపు సమస్యలకు చెక్
నాలాలకు ఇరువైపులా గోడల నిర్మాణం

4లో

## నీట్ పీజీ ప్రవేశాలకు సుప్రీంకోర్టు అనుమతి

### నీట్ ప్రవేశ కోటా ఖరారు చేసున ధర్మాసనం

న్యూఢిల్లీ,జనవరి7 : వైద్య విద్యార్థులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట దక్కింది. 2021-22 వార్షిక సంవత్సరానికి సంబంధించి నీట్ పీజీ అడ్మిషన్‌లకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. జస్టిస్ డీవై చంద్రచూడ్, ఏఎస్ బొప్పన్నలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉదయం తీర్పు వెల్లడించింది. ఈ మేరకు నీట్ పీజీ ప్రవేశాలకు కోటాను కూడా ఫిక్స్ చేసింది. ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్, ఆర్థిక బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్‌కు సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపింది. దీంతో నీట్ పీజీ కౌన్సెలింగ్‌పై నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. దేశంలోని ఆయా రాష్ట్రాల మెడికల్ కాలేజీల్లో ఆలిండియా కోటా సీట్లకు పాత రిజర్వేషన్‌లు

- మిగతా 2లో



## అన్ని రికార్డులను భద్రపరచండి

పంజాబ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు ఆదేశం

రాష్ట్రప్రభుత్వ దర్యాప్తును 10వరకు నిలిపివేయాలన్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,జనవరి7 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం పంజాబ్ పర్యటనకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రత పరచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పీఎం పర్యటనలో భద్రతా లోపాలపై వస్తున్న ఆరోపణలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై విచారణ సందర్భంగా శుక్రవారం అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది. ప్రధాన మంత్రి మోదీ పర్యటనకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రికార్డులను సురక్షితంగా భద్రపరచవలసిన జవాబుదారీతనం, బాధ్యతలను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు అప్పగించింది. రిజిస్ట్రార్ జనరల్‌కు అవసరమైన సహకారాన్ని పంజాబ్ పోలీసులు, స్పెషల్ ప్రొటెక్షన్

- మిగతా 2లో

## ప్రపంచవ్యాప్తంగా 30 కోట్లకు కేసులు

### ఒక్కరోజే 25లక్షల మందికి కరోనా

అధిక కేసులతో వణుకుతున్న అగ్రరాజ్యం

డెల్టాతో పోలిస్తే ఒమిక్రాన్‌తో ముప్పు తక్కువ

రెండు విదేశీ అధ్యయనాలు వెల్లడి



- దేశంపై కరోనా పంజా
- కొత్తగా 1.17 లక్షల మందికి వైరస్
- కరోనాకు తోడు ఒమిక్రాన్ వేరియంట్ విజృంభణ
- నేటినుంచి అసోంలో రాత్రి కర్ఫ్యూ

వాషజంగ్టన్,జనవరి7: కోవిడ్ వైరస్ ధాటికి అమెరికా వణికిపోతోంది. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ అమెరికన్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. నూతన సంవత్సర వేడుకల ప్రభావం అగ్రరాజ్యంపై తీవ్రంగా పడింది.గత కొద్ది రోజులుగా అక్కడ రోజువారీ కేసులు సంఖ్య రికార్డు స్థాయిలో నమోదవు తున్నాయి. గత సోమవారం నుంచి మొదలు నేటి వరకు లక్షల్లో కేసులు రికార్డ్ అవుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే అక్కడ 7.63 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదైనట్లు అమెరికా ఆరోగ్య శాఖ వెల్లడించింది. దీంతో రోజు

- మిగతా 2లో

## సీపీఎం కేంద్రకమిటీ సమావేశాలు

ఎన్నికలు, కేంద్రప్రభుత్వ విధానాలపై చర్చ

పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడి



హైదరాబాద్,జనవరి7 : కేంద్ర కమిటీ సమావేశాల్లో పార్టీ 23వ మహాసభల ముసాయిదా తీర్మానం రూపొందిస్తామని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఎం కేంద్ర కమిటీ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నట్లు వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ

- మిగతా 5లో

## తెలంగాణలో ధర్మయుద్ధం మొదలైంది



కేసీఆర్‌ను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

2023లో భాజపా అధికారంలోకి వచ్చి తీరుతుంది

బండి అభినందన సభలో మధ్యప్రదేశ్ సీఎం చౌహాన్

కేసులు, జైళ్లు మాకు లెక్క కాదు

నీ అరచాకాలను పాతరేస్తాం

నిన్ను ఉరికించి ఉరికించి కొడతాం

సకలజనుల సమ్మెతో సీఎం అయి వారి ఉసురు తీస్తావా

స్వాగత సభలో ఘాటు వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్

హైదరాబాద్,జనవరి7 : కేసీఆర్ పిరికివాడని.. ఇలాంటి సీఎంను తానెక్కడ చూడలేదని మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. విపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు, కార్యక్రమాలకు బదులిచ్చే సంప్రదాయం ఉందని.. కానీ ఇక్కడ ఆ పరిస్థితి కన్పించడం లేదన్నారు. భాజపా కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ నేత శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి బండి సంజయ్ సభ నిర్వహించారు. బండి సంజయ్ పోరాటస్ఫూర్తిని ప్రదర్శించారని అభినందిం చిన శివరాజ్ సింగ్ చౌహాన్... రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమి స్తే భయపడి అక్రమంగా, దౌర్జన్యంగా అరెస్టు చేసి జైల్లో వేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా జైల్లో వేస్తే ఆ జైల్లోనే పుట్టిన శ్రీకృష్ణుడు రాక్షసుడైన కంసుడిని వధించాడని శివరాజ్ సింగ్ తెలిపారు. హుజూరాబాద్‌లో భాజపా గెలిస్తే... తెరాస కారు పంక్చరైందని ఎద్దేవా చేశారు.

- మిగతా 5లో

## ఒమిక్రాన్ కూడా ప్రాణాంతకమే

డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ హెచ్చరిక




2లో

## ప్రజానాడి




## రాఘవ అక్రమాలపై నిరసనల వెల్లువ

కొనసాగిన కొత్తగూడెం, పాల్వంచ బంద్

ఎమ్మెల్యే వనమాను టీఆర్ఎస్ బహిష్కరించాలి

రాఘవను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలి

ముక్తకంఠంతో నినదించిన ప్రజలు

టీఆర్ఎస్ నుంచి రాఘవ బహిష్కరణ

తక్షణమే అమల్లోకి పార్టీ నిర్ణయం

రామకృష్ణ ఆత్మహత్య నేపథ్యంలో చర్చ



భద్రాద్రి కొత్తగూడెం,జనవరి7 : కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవ దౌర్జన్యాలకు నిరసనగా కొత్తగూడెం నియోజకవర్గంలో బంద్ కొనసాగుతున్నది. పాల్వంచలో రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో వనమా రాఘవను కఠినంగా శిక్షించాలని విపక్షాలు కదం తొక్కాయి. ప్రజలు వారికి మద్దతుగా నిలిచాయి. పార్టీలకు అతీతంగా

- మిగతా 5లో

## డిజిటల్ ఇండియాగా మారుతున్న భారత్

టెక్నాలజీపై దేశవ్యాప్తంగా చైతన్యం

ఈ గవర్నెన్స్ సదస్సులో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

ఐటీఐఆర్‌ను తిరిగి కేటాయించాలన్న కేటీఆర్




హైదరాబాద్,జనవరి7 : టెక్నాలజీపై దేశవ్యాప్తంగా చైతన్యం కల్పిస్తున్నామని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లోనూ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నామని.. న్యూ ఇన్నోవేషన్, న్యూ టెక్నాలజీలో హైదరాబాద్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఈ గవర్నెన్స్ జాతీయ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ పాండమిక్‌లో చాలా రంగాలు డిజిటలైజేషన్ మీదే ఆధారపడ్డాయన్న కేంద్ర మంత్రి.. డిజిటలైజేషన్ వల్ల పనులు సులువు అయ్యాయని అన్నారు. రెండేళ్లుగా వర్క్ ఫ్రమ్ హోమ్‌తో ఎక్కువగా పని చేస్తున్నారని.. భారత్‌ని డిజిటల్ ఇండియాగా మార్చేందుకు ప్రధాని మోడీ కంకణం కట్టుకున్నారు అని తెలిపారు. డిజిటల్ పేమెంట్స్ వల్ల టైమ్ ని సేవ్ చేసుకోవచ్చన్న ఆయన.. పాండమిక్‌లో తీసుకెచ్చిన వన్ నేషన్ వన్ రేషన్ కి మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాలకు హెల్తీ కాంపిటీషన్

- మిగతా 2లో

## రాష్ట్రంలో కరోనా ఉద్ధృతి

రికార్డు స్థాయిలో కేసులు నమోదు

కొత్తగా 2,295 పాజిటివ్ కేసులు

జీహెచ్ఎంసీ పరిధిలోనే అత్యధికం

థర్డ్‌వేవ్‌ను సమర్థంగా ఎదుర్కొందాం

అధికారులకు సూచించిన మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జనవరి7 : తెలంగాణ రాష్ట్రంలో కరోనా ఉద్ధృతి అంతకంతకూ పెరుగుతోంది. రోజువారీ కేసుల్లో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. చాలారోజుల తర్వాత తెలంగాణలో రోజువారీ కేసులు 2వేల మార్కును దాటాయి. తెలంగాణ వైద్యారోగ్య శాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం.. గడిచిన 24 గంటల్లో మొత్తం 64,744 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. 2,295 పాజిటివ్ కేసులు వచ్చాయి. దీంతో రాష్ట్రంలో

- మిగతా 2లో

## కరోనా చర్యలపై ప్రశ్నించిన హైకోర్టు

సినిమా థియేటర్లలో చర్యలపై ఆరా

విచారణను 17వ తేదీకి వాయిదా

హైదరాబాద్,జనవరి7 : దేశవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి.. తాజా బులెటిన్ ప్రకారం.. 1.14 లక్షలకు పైగా కేసులు ఒకేరోజు నమోదు కావడం

- మిగతా 2లో

# నీట్ పీజీ ప్రవేశాలకు సుప్రీంకోర్టు అనుమతి

**మొదటిపేజీ తరువాయి..**

వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నీట్ పీజీ కోటాపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కొన్నేళ్ల నుంచి దేశవ్యాప్తంగా రెసిడెంట్ డాక్టర్లు సమ్మె చేసిన సంగతి తెలిసిందే.
పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కోటా అమలుకు గతేడాది జూలైలో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఈడబ్ల్యూఎస్ కోటాలో సీటు పొందేవారికి 8 లక్షల వార్షిక ఆదాయం ఉండాలన్న నిబంధన కూడా ఈ ఏడాది వర్తించనుంది.

## అన్ని రికార్డులను భద్రపరచండి

**మొదటిపేజీ తరువాయి..**

గ్రూప్ (ఎస్‌పీజీ), ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు అందించాలని ఆదేశించింది. రిజిస్ట్రార్ జనరల్‌తో సమన్వయం కోసం చండీగఢ్ డీజీపీ, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ అధికారి ఒకరు నోడల్ ఆఫీసర్లుగా పని చేయాలని తెలిపింది. సంఘటనపై దర్యాప్తు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిటీలు తమ కార్యకలాపాలను జనవరి 10 వరకు నిలిపేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను మౌఖికంగా జారీ చేసినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. లాయర్స్ వాయిస్ దాఖలు చేసిన పిల్‌పై తదుపరి విచారణ సోమవారం జరుగుతుందని తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం పంజాబ్‌లో పర్యటించారు. అయితే హెలికాప్టర్‌లో ప్రయాణించేందుకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రోడ్డు మార్గంలో ప్రయాణించాలను కున్నారు. జాతీయ స్మారక కేంద్రంలో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు వెళ్తుండగా, ఆ మార్గంలోని రోడ్డును కొందరు నిరసనకారులు దిగ్బంధించ డంతో ఫిరోజ్‌పూర్ ఫ్లైవర్ వద్ద ఆయన వాహన శ్రేణి నిలిచిపోవలసి వచ్చింది. దాదాపు 20 నిమిషాలపాటు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో మోదీ తన పర్యటనను రద్దు చేసుకుని, తిరిగి భటిండా విమానాశ్ర యానికి చేరుకున్నారు. సంఘటనపై సుప్రీంకోర్టులో ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు అయ్యింది. దీనిపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయ స్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ సోమవారం జరుగుతుందని తెలిపింది.

## డిజిటల్ ఇండియాగా మారుతున్న భారత్

**మొదటిపేజీ తరువాయి..**

ఉండాలని.. స్పేస్ ఏక్సిలెన్స్ సెంటర్ ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకుంటా మన్నారు. ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.
శుక్రవారం ఆయన ఈ గవర్నెన్స్ జాతీయ కాన్ఫరెన్స్‌ను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఫెస్ట్ యాప్ తో 17 సర్వీసెస్ రవాణా శాఖ ద్వారా అందజేస్తున్నామన్న ఆయన.. డిజిటల్ లిటరెసి కోసం డిజిటల్ ఇన్ఫ్రాస్టక్చర్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందుకోసం టీ- ఫైబర్ ప్రాజెక్ట్ ద్వారా 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు, 80 లక్షల గృహాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ కల్పించనున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని... దేశంలోని పలు రాష్ట్రాలతో కలిసి తమ పరిశోధన




ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. ఇంపాక్ట్ లేని టెక్నాలజీ వ్యర్థం అన్నారు. డిజిటల్ లావాదేవీల కోసం తెలంగాణ రాష్ట్రం టీ-వాలెట్ ను తీసుకొచ్చిందని తెలిపారు. ఈ- గవర్నెన్స్ తో పాటు ఎమ్(మొబైల్) గవర్నెన్స్‌కు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్న కేటీఆర్.. టీ-యాప్‌తో రోజుకు 270 కు పైగా వివిధ ప్రభుత్వ సర్వీస్‌లను అందజేస్తున్నామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను పలు ప్రభుత్వ శాఖల పనితీరులో భాగం చేసి సమస్యలు, సవాళ్ళకు చెక్ పెట్టామని.. స్మార్ట్ ఫోన్ తో సిటిజెన్ సర్వీసెస్ ను అందజేస్తున్నామన్నారు. ఫలాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఐటీఐఆర్ ను కేంద్రం తెలంగాణకు గతంలో కేటాయించి వెనక్కు తీసుకుందని.. దీనిపై కేంద్రం పునరాలోచన చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లకు అదనంగా మరో రెండు ఎలక్ట్రానిక్ మనుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను తెలంగాణకు కేటాయించాలని చెప్పారు. స్పేస్ రీసెర్చ్ రంగంలో హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని... ఇన్ స్పేస్ సెంటర్ ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరుతున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు .

## రాష్ట్రంలో కరోనా ఉద్ధృతి

**మొదటిపేజీ తరువాయి..**

ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య 6,89,751కి చేరింది. కాగా తాజాగా వైరస్ బారిన పడి ముగ్గురు మృత్యువాత పడ్డారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 4,039కి చేరింది. ఇక కరోనా నుంచి 278 మంది కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 9,861 యాక్టివ్ కేసులున్నాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజు వ్యవధిలో నమోదైన మొత్తం కేసుల్లో 1,452 కేసులు జీహెచ్ఎంసీ పరిధిలోనే నమోదవడం గమనార్హం. ఆతర్వాత మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 232 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. రంగారెడ్డిలో 218, హనుమకొండ 54,



సంగారెడ్డి 50, నిజామాబాద్, ఖమ్మంలో 29 చొప్పున కొత్త కేసులు వెలుగు చూశాయి. నిన్నటితో పోల్చితే దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ పాజిటివ్ కేసుల సంఖ్య పెరగడం కొవిడ్ వ్యాప్తి తీవ్రతకు అద్దం పడుతోంది. కాగా కరోనా పరీక్షలు నిర్వహించిన కేసుల్లో ఇంకా 10, 336 మందికి చేసిన పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందని వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించింది. మూడో వేవ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొందాం అని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లతో మంత్రి హరీశ్ రావు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కోవిడ్, ఒమిక్రాన్ వేరియంట్‌ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ వైద్యసేవలను దేశానికి ఆదర్శంగా నిలుపుదామని హరీష్‌రావు పిలుపునిచ్చారు. రెండో డోసు వంద శాతం పూర్తయ్యేలా పని చేయాలని అధికారులకు సూచించారు. 15-18 ఏండ్ల వారి వ్యాక్సినేషన్ వేగం పెంచాలన్నారు. అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్‌సీ కేంద్రాల్లో ఐసోలేషన్ కిట్లు, పరీక్ష కిట్లనను సిద్ధం చేయాలన్నారు. లక్షణాలు ఉంటే పరీక్ష చేసి, వెంటనే కిట్లు అందించాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని రోజువారీ పరిశీలించాలని మంత్రి అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలు వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి అప్పులపాలు కావొద్దని తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. కొత్త వేరియంట్ వ్యాప్తి ఎక్కువ, ప్రమాదం తక్కువగా ఉ ందని భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. నాన్ కోవిడ్ సేవలకు ఎట్టిపరిస్థితుల్లో అంతరాయం కలగకుండా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు సిద్ధం కావాలని మంత్రి పేర్కొన్నారు.

## ఒమిక్రాన్ కూడా ప్రాణాంతకమే

**డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ హెచ్చరిక**



జెనీవా,జనవరి7 : ఒమిక్రాన్ తేలిక పాటి లక్షణాలే అంటూ లైట్ తీసుకుంటున్న తరుణంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర హెచ్చరిక చేసింది. ఒమిక్రాన్ కూడా ప్రాణాంతకమైన వేరియంటే అని ప్రకటించింది. ఒమిక్రాన్ వేరియంట్ కారనంగా ఆసుపత్రుల్లో బాధితులు అవస్తలు పడుతున్నారనీ, మరణాలు కూడా నమోదవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అధానమ్ వెల్లడించారు. ఇదిలావుంటే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ బలరామ్ భార్గవ మోల్నుపిరవిర్ క్యాప్సూల్స్‌పై కీలక ప్రకటన చేశారు. మోల్నుపిరవిర్ ద్వారా టెరాటోజెనిసిటీ, మ్యూటా జెనిసిటీ, కండరాలు , ఎముకలు దెబ్బతినడం వంటి ప్రధాన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఈ మందు తీసుకున్న స్త్రీ పురుషులు, మూడు నెలల పాటు గర్భ నిరోధం పాటించక తప్పదని, లేదంటే పుట్టబోయే పిల్లల్లో లోపాలు రావచ్చన్నారు.అందుకే దీన్ని నేషనల్ టాస్క్ ఫోర్స్ ట్రీట్‌మెంట్ జాబితాలో చేర్చలేదన్నారు. అలాగే డబ్ల్యూహెచ్‌వో గానీ, యూకేలో గానీ దీన్ని చికిత్సలో భాగంగా చేయలేదన్నారు. దీనిపై మరింత చర్చిస్తున్నామని భార్గవ వెల్లడించారు. కరోనా దేశంలో శరవేగంగా దూసుకొస్తోంది. కరోనా థర్డ్ వేవ్ దేశంలోకి వచ్చేసినట్టేనని వైద్యశాఖ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లోనే లక్ష 17 వేల కేసులు నమోదు కావడం తీవ్ర ఆందోళన పుట్టిస్తోంది. ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్‌ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇటీవల కొత్తగా ఆమోదించినన యాంటీ-కోవిడ్-19 డ్రగ్ మోల్నుపిరావిర్‌లో 'ప్రధానమైన సేఫ్టీ సమస్యలు' ఉన్నాయని భారతదేశపు ఉన్నత ఆరోగ్య పరిశోధన సంస్థ తెలిపింది. మరోవైపు ఆరోగ్యమంత్రిత్వ శాఖ సవరించిన టీకా మార్గదర్శకాల ప్రకారం, 15-18 సంవత్సరాల వయస్సు వారికి 'కోవాక్సిన్' మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే కోవిడ్ టీకా తీసుకున్న వచ్చే జ్వరం, నొప్పుల నివారణకు టీనేజర్లకు పారాసెటమాల్ మాత్రలు అసలు వాడవద్దని కోవాక్సిన్ తయారీదారు భారత్ బయోటెక్ అధికారికంగా ప్రకటించింది. కోవాక్సిన్‌తో టీకా తీసుకున్నాక పారాసెటమాల్ లేదా పెయిన్ కిల్లర్స్ వాడాల్సిన అవసరం లేదని చెప్పింది. తేలికపాటి ఇబ్బందులు వచ్చినా, రెండు మూడు రోజులకు అవే తగ్గిపోతాయని స్పష్టం చేసింది. క్లినికల్ ట్రయల్స్‌లో 30,000 మందిలో దాదాపు 10-20 శాతం మందికి మాత్రమే సమస్యలొచ్చాయని, చాలా వరకు తేలికపాటివి,1-2రోజులలో తగ్గిపోతాయని మందులు అవసరం లేదని తెలిపింది. వైద్యుడి సలహా మేరకే మందులువాడాలని కూడా పేర్కొంది.అలాగే వ్యాక్సిన్ తరువాత జ్వరం, చలి, తలనొప్పి లేదా అలసటను లాంటి సమస్యలు రోగనిరోధక వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందనడానికి సూచిక అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కోవిడ్-19 తేలికపాటి లక్షణాలతో బాధపడుతున్న వారికి అమెరికన్ ఫార్మా కంపెనీ మెర్క్ తయారు చేసిన యాంటీవైరల్ డ్రగ్ మోల్నుపిరావిర్. ఇది త్వరలోనే అన్ని మెడికల్ షాపుల్లో అందుబాటులోకి రానుందని డ్రగ్ కంట్రోలర్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ ఔషధాన్ని తయారు చేసి విక్రయించేందుకు ఫార్మా కంపెనీలకు అనుమతినిచ్చిందంటూ వార్త లొచ్చాయి. దేశంలో అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించేందుకు అనుమతి ఉంది. కరోనా సెకండ్‌వేవ్ కల్లోలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు భౌతిక దూరం, ఫేస్ మాస్క్, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం అనే మూడు మంత్రాలను కచ్చితంగా పాటించాలి. అలాగే రద్దీగా ఉండే ప్రదేశాలను, క్లోజ్డ్. వెంటిలేషన్ తక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లకుండా ఉండటం మంచింది. అలాగే దగ్గినపుడు, తుమ్మినపుడు చేతులను అడ్డుపెట్టుకోవడం, ఇంట్లో అందరం ఉన్నపుడు, కిటికీలు తెరిచి ఉంచుకోవడం, మంచి వెంటిలేషన్ ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం.

## ప్రపంచవ్యాప్తంగా 30 కోట్లకు కేసులు

**మొదటిపేజీ తరువాయి..**

రోజుకు కొత్త కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. గతంలో కంటే మూడు రెట్లు పెరిగాయి. జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ గణాంకాల ప్రకారం.. గత 24 గంటల్లో 763,878 కొత్త కేసులు నమోద య్యాయి. కేవలం ఒక్క రోజులోనే 1,797 కోవిడ్‌కు బలయ్యారు. ఇక వైరస్ బారినపడి ఆస్పత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోతోంది. ప్రస్తుతం ఆసుపత్రుల్లో 126,166 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. ఒకవైపు కరోనా..మరోవైపు ఒమిక్రాన్ విజృంభణతో 12 వెల్లడించింది. స్కాట్లాండ్ అధ్యయనం నవంబర్ 1 నుంచి డిసెంబర్ 19 వరకూ 1,26,511 డెల్టా కేసులు, 23,840 ఒమిక్రాన్ కేసులను పరిశీలించిన మీదట ఈ వివరాలు వెల్లడించింది. డెల్టాతో పోలిస్తే వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న యువతలో ఆస్పత్రిపాలయ్యే ముప్పు మూడింట రెండు వంతులు తగ్గడం ఒమిక్రాన్ అధిక జనాభాపై స్వల్ప ప్రభావం చూపుతుందని వెల్లడిస్తోందని, ఈ అధ్యయనం ఊరట ఇచ్చే అంశాన్ని అందించిందని రోసాలిండ్ ఫ్రాంక్లిన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జేమ్స్ నైస్మిత్ పేర్కొన్నారు.



నుంచి 15 ఏళ్ల వయసు వారితో పాటు బూస్టర్ డోస్ అందించేందుకు ఫైజర్ టీకాకు అనుమతులిచ్చింది. ముడేళ్లుగా ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి...కొత్తగా రూపాలు మారుస్తూ తన ప్రతాపాన్ని చూపిస్తూ లక్షల మందిని బలితీసుకుంటోంది. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ విజృభణతో దాదాపు అన్ని దేశాల్లో వైరస్ బారినపడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. గురువారం ఒక్కరోజే ప్రపంచవ్యాప్తంగా 24,97,154 మందికి వైరస్ సోకింది. 6,834 మంది బలయ్యారు. 6.89 లక్షల మంది వైరస్‌ను జయించారు. మొత్తం మరణాల సంఖ్య 54,89,506కు చేరింది. అమెరికాలో వైరస్ విలయం కొనసాగుతోంది. గురువారం మరో 7,51,512 మందికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. 2,143 మంది చనిపోయారు. 89వేల మంది వైరస్‌ను జయించారు. మొత్తం కేసుల సంఖ్య 59,564,116కు, మరణాలు 8,55,843కు చేరాయి. ఒమిక్రాన్ వేరియంట్ కేసులే 95 శాతం మేర ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొత్త కేసులతో ఆసుపత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం లక్షకుపైగా చికిత్సపొందుతున్నట్లు అంచనా. ఫ్రాన్స్‌లో ఒమిక్రాన్ సహా మరో కొత్త వేరియంట్ వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది. డెల్టా, ఒమిక్రాన్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. గురువారం ఒక్కరోజే 2,61,481 కేసులు బయటపడ్డాయి. 204 మంది మరణించారు. 57వేల మంది వైరస్?ను జయించగా.. మొత్త కేసులు 11,183,238, మరణాలు 1,25,013కు చేరాయి.ఇటలీలో గురువారం కొత్తగా 2.19 లక్షల కేసులు వచ్చాయి. 198 మంది ప్రాణాలు కోల్పోయారు. 46వేల మంది వైరస్ నుంచి కోలుకోగా.. మొత్తం కేసుల సంఖ్య 69, 75,465కు చేరింది. మొత్తం 1,14, 207 మంది మరణించారు. బ్రిటన్‌లోనూ కొత్త కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గురువారం 1,79,756 మందికి వైరస్? సోకింది. 231 మంది మరణించారు. మొత్తం కేసుల సంఖ్య 1.40 లక్షలు దాటింది. అర్జెంటీనాలో వైరస్‌ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. కొత్తగా 1,09,608 కేసులు బయటపడ్డాయి. 40 మంది ప్రాణాలు కోల్పోయారు. 36వేల మంది కోలుకోగా.. మొత్తం కేసుల సంఖ్య 6,025,303కు చేరింది. డెల్టా వేరియంట్‌తో పోలిస్తే ఒమిక్రాన్ వేరియంట్‌తో వ్యాధి తీవ్రత తక్కువేనని, ఆస్పత్రిపాలయ్యే



అవకాశం తక్కువగా ఉంటుందని తాజాగా మరో రెండు అధ్యయనాల్లో వెల్లడైంది. డెల్టాతో పోలిస్తే ఒమిక్రాన్ వేగంగా వ్యాప్తిచెందినా ఈ వేరియంట్‌తో తీవ్ర అస్వస్థతకు గురవడం, ఆస్పత్రిపాలయ్యే ముప్పు మూడింట రెండువంతులు తక్కువని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ పరిశోధకులు ఆన్‌లైన్‌లో విడుదల చేసిన వర్కింగ్ పేపర్‌లో తెలిపారు. స్కాట్లాండ్‌లో ఈ అధ్యయనాన్ని పరిశోధకులు నిర్వహించారు. ఇక డెల్టా ఇన్ఫెక్షన్స్‌తో పోలిస్తే ఒమిక్రాన్ సోకిన వారిలో ఆస్పత్రిలో చేరే అవకాశం 80 శాతం తక్కువగా ఉందని, ఒకసారి ఆస్పత్రిలో చేరితో తీవ్ర వ్యాధి బారినపడే ముప్పు మాత్రం రెండు వేరియంట్లలో ఒకే విధంగా ఉందని దక్షిణాఫ్రికాలో నిర్వహించిన మరో అధ్యయనపత్రం

భారత్‌లో కరోనా కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. కేసుల సంఖ్య లక్షను దాటింది. మొత్తంగా దేశంలో కరోనా.. సునామిలా దూసుకుపోతుంది. రోజు వ్యవధిలోనే రెట్టింపు వేగంతో కేసులు నమోదవుతున్నాయి. గురువారం ఒక్కరోజే.. 1,17,100 మందికి వైరస్ సోకింది. గతేడాది జూన్? 7 తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. వైరస్ ధాటికి మరో 302 మంది చనిపోయారు. 30,836 మంది కొవిడ్‌ను జయించారు. దేశంలో రోజువారీ పాజిటివిటీ రేటు అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం 7.74 శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. మొత్తం కేసులు 3,52,26,386 కాగా మొత్తం మరణాలు 4,83,178గా ఉన్నాయి. యాక్టివ్ కేసులు 3,71,363మొత్తంకాగా కోలుకున్నవారి సంఖ్య 3,43,71,845గా ప్రకటించారు. మరోవైపు దేశంలో ఒమిక్రాన్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం ఒమిక్రాన్ కేసుల సంఖ్య 3,007దు చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అందులో 1,199 మంది కోలుకున్నట్లు తెలిపింది. అత్యధికంగా మహారాష్ట్రలో 876 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత దిల్లీలో 465 మందికి కొత్త వేరియంట్ సోకింది.దేశంలో కరోనా కేసులతోపాటు కొత్త వేరియంట్ ఒమిక్రాన్ అలజడి రేపుతోంది. కరోనాతోపాటు ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం ఒమిక్రాన్ కేసుల సంఖ్య 3,007 కి చేరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ హెల్త్ బులెటిన్‌ను శుక్రవారం ఉదయం విడుదల చేసింది. కాగా.. ఇప్పటివరకు నమోదైన ఒమిక్రాన్ కేసుల్లో.. అత్యధికంగా మహారాష్ట్రలో 876 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఢిల్లీలో 465, కర్ణాటకలో 333, రాజస్థాన్‌లో 291, కేరళలో 284, గుజరాత్‌లో 204, తమిళనాడులో 121 కేసులు, హర్యానాలో 114, తెలంగాణలో 107, ఒడిశాలో 60, ఉత్తరప్రదేశ్‌లో 31, ఆంధ్రప్రదేశ్‌లో 28, పశ్చిమ బెంగాల్‌లో 27 ఒమిక్రాన్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. కాగా.. ఇప్పటివరకు ఒమిక్రాన్ బారి నుంచి 1,199 మంది కోలుకున్నట్లు తెలిపింది. అయితే.. రానున్న కాలంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరిగే అవకాశమున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవా లని కేంద్రం రాష్ట్రాలకు సూచిస్తోంది. జూన్ తర్వాత కరోనా కేసుల సంఖ్య లక్ష మార్క్ దాటింది. కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న వేళ అసోం రాష్ట్రం కీలక నిర్ణయం తీసుకుంది. నిన్న మొన్నటి వరకు ఒమిక్రాన్ వేరియంట్ రాలేదు అనుకుంటున్న తరుణంలో శుక్రవారం ఒకేరోజు 7 ఒమిక్రాన్ కేసులు బయటపడ్డాయి. దీంతో అసోం రాష్ట్రంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య 9కి చేరింది. ఎలాంటి ట్రావెల్ హిస్టరీ లేని వారికి ఒమిక్రాన్ సోకినట్లు తేలడంతో వెంటనే స్పందించింది. కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. కరోనాను తేలిగ్గా తీసుకోవద్దని.. మార్గదర్శకాలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనంటూ హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాదు శనివారం రాత్రిపూట కర్ఫ్యూ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. కరోనా డెల్టా వేరియంట్ కేసులు పెరగడాన్ని తేలిగ్గా తీసుకోవద్దని.. ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని ప్రభుత్వం సూచించింది. షాపింగ్ మాల్స్, ఇతర దుకాణాలు, జనం గుమిగూడే చోట జాగ్రత్తలు పాటించాలని కోరింది. రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్ లో వ్యాక్సిన్ వేసుకోని వారిని అనుమతించవద్దని.. ఒకవేళ అనుమతిస్తే నిర్వాహకులకు రూ.25వేలు జరిమానా విధిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

## కరోనా చర్యలపై ప్రశ్నించిన హైకోర్టు

**మొదటిపేజీ తరువాయి..**

కలవరానికి గురిచేస్తోంది.. తెలంగాణ లోనూ కోవిడ్ కేసులు దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.. కోవిడ్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది.. కరోనా తీవ్రతపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది.. కరోనా తీవ్రత దృష్ట్యా అన్ని రాష్ట్రాల హైకోర్టులు కోవిడ్ నియంత్రణ చర్యలపై మానిటరింగ్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా.. రాష్ట్రంలో పరిస్థితిపై హైకోర్టు ఆరా తీసింది. బస్ స్టేషన్, రైల్వేస్టేషన్, ఎయిర్ పోర్టులలో విధిగా కోవిడ్ పరీక్షలు చేయాలని స్పష్టం చేసింది.ముఖ్యంగా సినిమా థియేటర్లలో కోవిడ్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. థియేటర్ల విషయంలో నిబంధనలు కొంత రెగ్యులరైజ్ చేయాలని సూచించింది.. కోవిడ్ నియంత్రణ చర్యలపై ప్రభుత్వాన్ని నివేదిక కోరిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 17వ తేదీకి వాయిదా వేసింది.





## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 39వ వార్డు కి చెందిన జంబర్తి రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా దవాఖాన బిల్లులు ఎమ్మెల్యే కు ఇవ్వగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించిన రూ. 1,25,000 చెక్కును మృతుని భార్య గంగ జల కు ఇంటికి వెళ్లి అందజేయగా నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు రాజేందర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌరిశెట్టి శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు పంబాల రాము, బొద్ల రాజు, మల్లికార్జున్, శివకేసరి బాబు, నాయకులు భోగ ప్రవీణ్, జంబర్తి శంకర్, గుమ్ముల అంజయ్య, సత్యం, జగన్ తదితరులు ఉన్నారు.



మెటపల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న ముత్యాల నర్సయ్య అనే రైతు కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని తన సానుభూతిని తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## స్వామి వారిని దర్శించుకున్న మహిళా కమీషన్ మెంబర్

**ధర్మపురి జనవరి 07 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ మెంబర్ సూదం లక్ష్మీ కుటుంబ సమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. వీరికి



దేవస్థానం సాంప్రదాయం ప్రకారంగా స్వాగతించి, దర్శన అనంతరం అర్చకుల ఆశీర్వచనం చేయగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్ర ప్రసాదం ఇచ్చి సత్కరిం చారు. ముత్యాల శర్మ, అర్చకులు నంబి నరసింహ మూర్తి, సంతోష్ కుమార్, రాజగోపాల్ పాల్గొన్నారు.



"ప్రజామంటలు" తెలంగాణ జాతీయ దినపత్రిక 'క్యాలండర్' ఆవిష్కరించిన రైతు బంధు రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ చాడ సరితా విజయేందర్ రెడ్డి లతో పాల్గొన్న ప్రజామంటలు రిపోర్టర్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తదితరులు



జగిత్యాల పట్టణములోని విద్యానగర్‌లోని శ్రీ చైతన్య ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్, చుక్క నవీన్, పాఠశాల కరెస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం తదితరులు



బుగ్గారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లోని శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గంగుల మహేష్ ని శాలువతో సన్మానించిన మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రెహమాన్. పాల్గొన్న బుగ్గారం మాజీ సర్పంచ్ శరత్ చందర్, వార్డు సభ్యులు దూడ సామెల్, చెట్ పెల్లి ప్రభాకర్ తదితరులు

# రైతుబంధు సంబురాలు

**చిల్పూర్ జనవరి 07 (ప్రజామంటలు):** చిల్పూర్ మండలం , పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రైతు బంధు వారోత్సవాలు-2022 ( రైతుబంధు సంబురాలు) కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య జిల్లా పరిషత్






చైర్మన్ పగల సంపత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు బంధు పథకంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం పాటల పోటీలు, రంగోలి మరియు చిత్రలేఖనం పోటీలలోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రైతుబంధు సంబరాలలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే రైతు వేషధారణలో వచ్చి ఎడ్లబండిపై రైతు పండించిన వరి ధాన్యాన్ని ఎడ్లబండిలో ఉంచి ఎమ్మెల్యే స్వయంగా ఎడ్లబండ్లు నడుపు కుంటూ మరియు ట్రాక్టర్స్‌తో ర్యాలీగా గ్రామ పంచాయతీ దగ్గర నుండి పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చేరుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 15 -18 మధ్యవయసు వారికి కరోన టికా ఇచ్చే కార్యక్రమాన్ని ఒక బాలుడికి స్వయంగా తానే కరోన టీకా ఇవ్వడం ద్వారా ఎమ్మెల్యే గారు కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠ శాల ఆవరణంలో విద్యార్థులు, మహిళలు రైతుబంధు పథకాన్ని ఉద్దేశించి వేసినటువంటి ముగ్గులను ఎమ్మెల్యే గారు తిలకించారు. ఈ సందర్భంగా రైతుబంధు పథకంపై పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించారు.

పల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రైతుబంధు పథకాన్ని ఉద్యేశించి వేసిన ముగ్గులను ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ పగల సంపత్ రెడ్డి తిలకించారు. రైతు పక్షపాతి, రైతుల పాలిట దేవుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ గారి ఆలోచనా విధానానికి అనుగుణంగా అంబేద్కర్ ఆలోచించినట్టుగా వ్యవసాయ రంగంలో అంబెద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా, రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఎంపీపీ బొమ్మిషెట్టి సరిత బాలరాజు, చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, గ్రామ సర్పంచ్ బొట్టు మానస, మండల పార్టీ అధ్యక్షులు భూక్య రమేష్ నాయక్ , నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి, జిల్లా దిశ కమిటి సభ్యులు మాలోతు రమేష్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, మండల రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మమిడాల లింగారెడ్డి, మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్, సీనియర్ నాయకులు మారబోయిన ఎల్లయ్య, గ్రామ రైతు కో ఆర్డినేటర్ రవీందర్, కృష్ణా జిగుడెం ఎంపీటీసీ సాదం నర్సింహులు, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మర్రి శ్రీధర్, జీడి ఆనందం, వెంకటేశ్వర్లు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఇస్రం వెంకటయ్య, గ్రామ, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా బీసీ గురుకులాలు పనిచేయాలి : మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ వెనుకబడిన వర్గాల సంక్షేమ గురుకుల సొసైటీ బోర్డు మీటింగ్ ఈరోజు మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన తన కార్యాలయంలో జరిగింది. బీసీ సంక్షేమ శాఖ



ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మల్లయ్య బట్టు ఇతర డైరెక్టర్లు హాజరైన ఈ కార్యక్రమంలో 2022-23 సంవత్సరానికి సంబందించిన ముఖ్య అంశాలను ఆమోదించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వారి సంక్షేమం కోసం అనేక విదాలుగా క్రుషి చేస్తున్నారని గతంలో దాదాపు 16 గురుకులాల ద్వారా కొద్ది మందికి మాత్రమే విద్యను అందించారని, కానీ కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దార్శనికతతో తెలంగాణ ఏర్పాటు తర్వాత నేడు 281 బీసీ గురుకులాల్లో వేలాదిమంది విధ్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు మంత్రి గంగుల. ముఖ్యంగా విధ్యార్థులకు వేడినీటితో స్నానం చేసే అవకాశాలు కల్పించడం కోసం టీఎస్ రెడ్కో ఆధ్వర్యంలో ప్రతీ గురుకులంలో సోలార్ వాటర్ హీటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి గంగుల కమలాకర్ చేసిన ప్రతిపాధనకు అందరూ ముక్త కంఠంతో ఆమోదించారు. మొన్నటి బాన్సువాడ బీర్కూర్ స్కూల్ శంకుస్థాపనలో ఇచ్చిన హామీని మంత్రి గంగుల నెరవేర్చారు. విధ్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించే సీఎం కేసీఆర్ లక్ష్యంలో బాగంగా తొమ్మిదో తరగతి వరకూ 1276 గురుకులాల్లో ఉన్న డిజిటల్ క్లాస్ రూం, ఈ లెర్నింగ్ క్లాస్ రూంలను ఈ సంవత్సరానికి 1696 గురుకులాల్లో ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. గురుకులాలను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అకడమిక్ సెల్, ఇంటర్నల్ ఆడిట్ టీంలను మరింత బలపర్చడమే కాకుండా, హైజీనిక్, బిల్డింగ్ అప్పియరెన్స్, ఫుడ్ క్వాలిటీ అస్యూరెన్స్ తదితర కమిటీల ద్వారా అన్ని అంశాలను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని బోర్డు తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల, ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, టీఎస్ రెడ్కో చైర్మన్ జానయ్య తో పాటు బోర్డు సభ్యులు గురుకులాల కార్యదర్శి మల్లయ్యబట్టు, ఈ డబ్యుఐడీసి ఎండి పార్థసారథి, ఫైనాన్స్ డిపార్మెంట్ డీఎస్ రూపారాణి, డైరెక్టర్ ఎస్సీఈఆర్టీ రాధారెడ్డి, సెక్రటరీ టీఆర్ఈఐ ఎస్. రమణ కుమార్, స్కూల్ ఎడ్యుకేషన్ జేడీ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నియమాలపై సమగ్ర విచారణ జరిపించాలి : డిటిఎఫ్

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టుల తయారిలో , ఖాళీల గుర్తింపులో, అలాట్మెంట్ లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి కరీంనగర్ డిఇఓ ను సస్పెండ్ చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అటుకుల శ్రీనివాస్ రెడ్డి, తూముల తిరుపతి లు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు నోడల్ డిఇఓగా ఉన్న కరీంనగర్ డిఇఓ సకాలంలో అన్ని కేడర్లలో పూర్తి స్థాయి సీనియారిటీ లిస్టుల తయారీలో అవక తవకలు ఉన్నప్ప టికి సవరించకుండా, స్పెషల్ కేటగిరీ లిస్ట్,ఉపాధ్యా యులు ఇచ్చిన ఆప్షన్ల లిస్ట్, ఎస్.సి, ఎస్.టి ల లిస్ట్ ఏది ప్రకటించకుండా అలాట్మెంట్ చేయడంతో అనేక అవక తవకలు జరిగాయి. అందువల్లనే సమగ్రమైన లిస్టులలో ఉపాధ్యాయులు ఇచ్చిన ఆప్షన్లతో పాటు, వారు ఏ స్పెషల్ కేటగిరి కింద ఏ జిల్లాకు అలాట్మెంట్ అయినారు అనే విషయం తెలిసే విధంగా లిస్టులు ఇవ్వాలని పలుమార్లు కోరినా స్పందించలేదు. నేడు ఉదయం ఆర్డర్ల విషయంలో చివరికి



డిటిఎఫ్ జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ జోక్యంతో ఆర్డర్లు పొందని వారు కరీంనగర్లో డిసిఇబి లో తీసుకోవాలని మెస్సేజి పంపారు. ఆప్షన్ ఫారాలు తీసుకున్న నుండి ఆర్డర్ల పంపిణీ వరకు ఏ రోజుకారోజు ఉపాధ్యాయుల జిల్లాల కేటాయింపుకు సంబంధించి రోజువారి సమాచారం ఇవ్వలేదు. ఈ విధంగా సీనియారిటీ లిస్టుల తయా రిలో, అలాట్మెంట్‌లో, పాఠశాలల్లో ఖాళీల గుర్తింపులో అవకత వకలకు పాల్పడిన కరీంనగర్ జిల్లా డిఇఓ పై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అటుకుల శ్రీనివాస్ రెడ్డి, తూముల తిరుపతి కోరారు.

## మోడీ పూర్ణ ఆయుష్షుకై ఆలయాల్లో పూజలు

**గుంతకల్లు జనవరి 07 (ప్రజామంటలు):** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో స్థానిక గుత్తా రామలింగేశ్వర స్వామి



దేవాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మోర్చా వనగొంది విజయలక్ష్మి మాట్లాడుతూ.... మొన్న పంజాబ్ రాష్ట్రంలో పర్యటనలో భాగంగా మన ప్రియతమ ప్రధానమంత్రి వర్యులు నరేంద్రమోడీ వచ్చిన సందర్భం పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒక పథకం ప్రకారం ప్రధానమంత్రి మోడీ కాన్వాయ్ అడ్డగించి రోడ్డుపైన ఇరవై నిమిషాలు నిలువరించి అడ్డుకుంటూ దాడిచేసే ప్రయత్నంలో విఫలమయ్యారు. ఇలాంటి ఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా ఉండాలని ప్రధాని మోడీ భవిష్యత్తులో కూడా మరి ఇంత కాలందేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చెయ్యాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పూర్ణ ఆయుష్షు కలగాలని కోరుకుంటూ ఈ రోజు గుంతకల్లు మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్థానిక గుత్తి రోడ్డు గుత్తా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మృత్యుంజయ హెూమం మంత్ర పఠనం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ వనగొంది విజయలక్ష్మి ,పట్టణ అధ్యక్షురాలు శ్రీదేవి, 26 వ వార్డు బీజేపీ ఇంచార్జ్ వాసం దుర్గాలక్ష్మీ, మహిళా మోర్చా కార్యకర్తలు మహిళలు వారితో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజనేయులు, బిజెపి గుంటకల్ ఇన్చార్జి బండారు కృష్ణమూర్తి బిల్డింగ్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల వెంకటేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర ప్రసాదు, పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం రవిబాబు, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రమేష్ బాబు, శారద, భువన, రాధమ్మ, పుష్ప, ధరణి, కామాక్షి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పట్టణంలో ఇండియన్ ఇన్జస్టబల్ సర్జికల్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ ను ప్రారంభించిన మేయర్ యాదగిరి సునీల్ రావు. పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ సరిల్లా ప్రసాద్ మరియు పార్టీ నాయకులు



జనగామ జిల్లా కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెరాస స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ మంద రమేష్, కాంగ్రెస్ నాయకులు చారబుడ్ల సురేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఊడుగుల నర్సింహులు రాజు.

## రైతుబంధు దేశానికే ఆదర్శం

**చిగురుమామిడి జనవరి 07 (ప్రజామంటలు):** మండలంలోని సుందరగిరి రైతు వేదికలో జరిగిన రైతుబంధు సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో



ఎక్కడా లేని విధంగా వ్యవసాయం మీద ఆధారపడిన ఎన్నో వేల రైతు కుటుంబాలకు ఆసరాగా రైతుకు పెట్టుబడిగా రైతుబంధు పథకం ద్వారా రైతు ఖాతాలోకి నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ప్రారంభం నుండి ఇప్పటివరకు 50 వేల కోట్లు దాటిన సందర్భంగా రాష్ట్రం నలుమూలల రైతులు సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదములు తెలపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ తిరుపతి, రైతు సమితి అధ్యక్షులు రమణయ్య, వార్డ్ నెంబర్లు దిలీప్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



జగిత్యాల ఎన్.ఎస్.వి. జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ముందస్తుగా జరిపిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న మొదటి ముగ్గురు విజేతలను ఎంపిక చేసిన కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్. విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను, శుభాకాంక్షలను తెలియజేశారు.

## విద్యుత్ తీగలు తగిలి యువకుడు మృతి

**మల్యాల జనవరి 07 (ప్రజామంటలు):** మల్యాల మండల ముత్యంపెట గ్రామ శివారులో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారి ప్రక్కన టేకు తోటలో ఇనుప నిచ్చెన వేసుకొని టేకు కొమ్మలు కొడుతుండగా ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి వెళ్తున్న 11 కేవి విద్యుత్ తీగలు ఇనుప నిచ్చెనను తగలడంతో విద్యుత్ షాక్ కు గురై బరిగే సాగర్ (28) అనే కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు.



అరె తోట లో పనిచేస్తున్న నారాయణ నిచ్చెన చెట్టు కింద పట్టుకోగా అతనికి సైతం విద్యుత్ షాక్ తగిలి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి భార్య రక్షిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## టీనేజర్లకు వ్యాక్సినేషన్ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** 15-18సం. రాల టీనేజర్ల



కు కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కోవిడ్ వ్యాక్సినేషన్ నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ ను మరియు వారి సిబ్బందిని సన్మానించిన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ చైతన్య కళాశాల కరెస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, డైరెక్టర్ నెరేళ్ళ మల్లేశం గౌడ్, మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో విద్యుత్ సరఫరా అంతరాయం

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** తేదీ: 08.01.2022 రెండవ శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు 33/11 కేవీ దరూర్ క్యాంపుసబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా జగిత్యాల టౌన్ -3 సెక్షన్ పరధిలో భవానినగర్, మ్మెల్యే క్వార్టర్స్ కలెక్టర్ రెసిడెన్సు, కరీంనగర్ రోడ్, రామాలయం ఏరియా, ధరూర్ క్యాంపు, చర్చి ఏరియా, అయ్యప్ప కాలనీ, బుడగజంగాల కాలనీ, పద్మనాయక బ్యాక్, రాంబజార్, పురాణిపేట, కృష్ణ నగర్, అరవింద్ నగర్ అంగడిబజార్, యావర్ రోడ్డు, మార్కండేయ నగర్, సాయి రాంనగర్, గోవింద్ పల్లి, శ్రీరాం నగర్, వెంకటాద్రి నగర్, బైపాస్ రోడ్డు, లలో సప్లైనిలిపి వేయబడునని వినియోగదారులు సహకరించగలరని అధికారులు కోరారు.

# పందెం కోళ్లను ఆపగలమా?



టా సంక్రాంతి పండగకు ముందు కోడిపందాలపై వివాదం చెలరేగుతూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. అయితే కరోనా పరిస్థితులు మళ్లీ తీవ్రంగా ఉన్నాయి. కేసులు పెరుగుతున్నాయి. కొత్త వేరియంట్ ఒమిక్రాన్ కూడా కలవరపెడుతోంది. ఇప్పటికే దేశంలో కోరోనా కేసులు లక్షకు చేరుకున్నాయి. థర్డ్‌వేవ్ ముప్పుతో పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళనలు ఒకవైపు..పండగలను సరదా చేయాల్సిందే అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా హోంశాఖ ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తామని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన నేపథ్యంలో ..అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, వాడపల్లి, తోగుమ్మి, మద్దూరు ఇతర గ్రామాల్లో కోడిపందేలా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని ఆ గ్రామాలకు చెందిన పసలపూడి సుభాష్ చంద్రబోస్, బిక్కిన వెంకట దుర్గాప్రసాద్ దాఖలుచేసిన వ్యాజ్యా లపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రజలు మరచి పోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది హైకోర్టు ఉత్తర్వులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఏటా జరుగు తున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. కోడిపందేల నిర్వహణ కుదరదంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై గతంలో ఎంపి రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఏటా ఆయన సుప్రీంకు వెళ్లడం తాత్కాలిక ఆదేశాలు తెచ్చుకోవడం, ఏటా పందాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. ఈ ఏడాది కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు మాత్రం సంక్రాంతికి జరుగుతున్న కోడి పందేలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు ఆంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నా యి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బరులను సిద్ధం చేస్తున్నారు. ఓ పక్క పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహ కులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరిం చేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఆంక్షల నేపథ్యంలో రహస్యంగా బరికట్టించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని సమాచారం. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. ఆయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. ఆరగట్టిన చేపల చెరువులను పందేలకు వేదికలుగా మార్చు కోవాలనే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. పందేలు నిర్వహణకు కొందరు ఇప్పటి నుంచి సిండికేట్‌గా ఏర్పడి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కోడిపందేల సంస్కృతికి ఉన్న ప్రాంతాల్లో సంప్రదాయం మాటున పందేలును జూదంగా మార్చి లక్షలు వెనుకేసుకునేందుకు మంతనాలు సాగుతు న్నాయి. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి. కోడిపందేలాను ఆపుతారా లేదా అన్నది చివరి నిముషం వరకు తేల్చరు. దీంతో ఏటా యధావిధిగానే ఎవరికి వారు బరులకు సిద్ధం కావడం కూడా పరిపాటిగా మారింది. కరోనా కూడా మరో వారం రోజుల్లో ఎలా ఉంటుందో చెప్పలేం.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# కాకమ్మ ఆహ్వానం

ఒక చెరువు ఒడ్డున చింతచెట్టు మీద కాకమ్మ చక్కటి గూడు కట్టుకుంది.అందులో ముచ్చటగా మూడు గుడ్లు పెట్టింది.ఒక కోకిలమ్మ ఎక్కడినుంచో వచ్చి చింతచెట్టు మీద వాలింది.కాకమ్మ గూటిని చూసి ముచ్చట పడింది.

"ఏంది కోకిలమ్మ యిటొచ్చావు!" అంది కాకమ్మ.

"నీగూడు ముచ్చటగా ఉంది.చూద్దామని వచ్చా !" అంది కోకిలమ్మ.

"నాదేమి గూడులే ! కట్టెలగూడు. గిజిగాడు కట్టేదే ముచ్చటైన గూడు !"అంది కాకమ్మ.

"నాకు కట్టెలగూడు కూడా కట్టుకోరాదు "అంది సిగ్గుతో కోకిలమ్మ. కోకిలమ్మ ఎంతసేపైనా అక్కడి నుంచి కదలలేదు.

"ఏదో పనిమీద వచ్చినట్టున్నావు.సిగ్గు పడకుండా చెప్పు" అంది కాకమ్మ.

" నాకు నీ గూటిలో ఇంతచోటిస్తే, గుడ్లు పెట్టుకుంటాను.పిల్లలు కాగానే వెళ్ళిపోతాను "అంది కోకిలమ్మ.



"నా గూటిలో నాకే చోటు లేదు.పైగా నిన్ననే మూడు గుడ్లు కూడా పెట్టాను " అంది కాకమ్మ.కనీసం గుడ్లవరకు ఇంత చోటిస్తే కాకమ్మ బయటకు పోకుండా పురుగులు, గింజలు తెచ్చి పెడతానంది కోకిలమ్మ.ఆలోచించి రేపు చెపుతానంది కాకమ్మ. అక్కడినుంచి ఆశగా వెళ్ళిపోయింది కోకిలమ్మ.

కాకమ్మ ఆహారంకోసం చెట్టుదిగింది. చెరువు ఒడ్డున ఒక కోడమ్మ కనిపించింది.దాని వెంట రెండు బుజ్జి కోడిపిల్లలతోపాటు మరో రెండు చిట్టి బాతు పిల్లలున్నాయి.

"కోడమ్మా ! ఈ చిట్టి బాతులు నీ వెంట తిరుగుతున్నాయెందుకూ !?" అంది కాకమ్మ.

"అవి కూడా నాబిడ్డలే ! పాపం బాతమ్మ గుడ్లు మాత్రమే పెట్టగలగుతుంది.గుడ్లు పొదిగి పిల్లలు చేయలేదు.అందుకే బాతమ్మ గుడ్లు నేను పొదిగి పిల్లలు చేయటమే కాదు.పెంచే బాధ్యత కూడా తీసుకున్నాను" అంది గొప్పగా కోడమ్మ.

కోడమ్మలోని దయాగుణానికి కాకమ్మ పొంగిపోయింది.తాను కూడా ఇతరులకు సహాయపడాలనుకుంది కాకమ్మ.

మరునాడు ఆశగా వచ్చిన కోకిలమ్మను తనగూటికి ఆహ్వానించింది కాకమ్మ.కోకిలమ్మ మూడు గుడ్లను పెట్టింది. తన గుడ్లతో పాటు పొదిగి మొత్తం ఆరు పిల్లలను చేసింది కాకమ్మ.

"నీ రుణం తీర్చుకోలనిది మిత్రమా !"అంది తన బిడ్డలను చూసి మురిసిపోతూ కోకిలమ్మ.

పైడిమర్రి రామకృష్ణ, 9247564699

# సంక్రాంతికి ఆర్టీసీ అదనపు బస్సులు

### అదనపు ఛార్జీలు లేకుండానే ఏర్పాటు: తెలంగాణతో పాటు, ఆంధ్రా ప్రాంతానికి

హైదరాబాద్,జనవరి7విజయంన్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరం నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ 4,318 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలను వసూలు చేయడం లేదు. ఈ నెల 8 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో నగరంలో నివాసముంటున్న అనేకమంది సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఈనెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ వరప్రసాద్ తెలిపారు. రోజూ నడిపే బస్సులకు అదనంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు జంటనగరాల నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 3,334 ప్రత్యేక బస్సులను, ఏపీలోని వివిధ




ప్రాంతాలకు 984 ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు చెప్పారు. ఈ బస్సులు మహాత్మాగాంధీ బస్‌స్టేషన్, జూబ్లీ బస్‌స్టేషన్, సీబీఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఎల్‌బీనగర్, ఆరాంఘర్, లింగంపల్లి, చందానగర్, ఈసీఐఎల్, కేపీహెచ్‌బీ, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, టెలిఫోన్ భవన్, దిల్‌సుఖ్‌నగర్ బస్‌స్టేషన్‌లతో పాటు శివారు కాలనీల్లో నివసించే వారికి సమీపంలోని ముఖ్యమైన పాయింట్ల నుంచి నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆర్‌ఎం వివరించారు. వీటి పర్యవేక్షణ కోసం 200 మంది అధికారులు, సిబ్బందిని నియమించినట్టు చెప్పారు.తెలంగాణలో..సంక్రాంతి ప్రత్యేక బస్సులు తెలంగాణలో నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, సిద్దిపేట లాంటి పట్టణాలకు నడవనున్నాయి. అలాగే విజయవాడ, విజయనగరం, తెనాలి, గుంటూరు, గుడివాడ, రాజమండ్రి, కాకినాడ, రాజోలు, పోలవరం, మచిలీపట్నం, ఏలూరు, తాడేపల్లి గూడెం, తణుకు, విశాఖపట్నం, శ్రీకాకుళం, భీమవరం, నర్సాపురం, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు, పామర్రు, పొదిలి తదితర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. కొన్ని పాయింట్ల నుంచి నేరుగా ఏపీకి బస్సులు నడుస్తాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 7 నుంచి 14 వరకు నగరంలోని బీహెచ్‌ఈఎల్, మియాపూర్, కేపీహెచ్‌బీ, దిల్‌సుఖ్‌నగర్, ఈసీఐఎల్, ఎల్‌బీనగర్, ఆరాంఘర్ పాయింట్ల నుంచి నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేశారు. సంక్రాంతికి స్వగ్రామాలకు వెళ్లే వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా నామమాత్రపు టికెట్ల ధరతో ప్రత్యేక బస్సులు కల్పిస్తామని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వీ.వెంకటేశ్వర్లు తెలిపారు. 18 మంది ఉంటే నేరుగా వారి వద్దకే బస్సు పంపుతామని చెప్పారు. ఏసీ బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామని, వివరాలకు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ 99592-26117 సంప్రదించాలని సూచించారు.

# రాజకీయ మేధావి మధు లిమాయె

### జనవరి 8...మధు లిమాయె వర్ధంతి

మధు లిమాయె పూణే పట్టణంలో 1922 మే 1వ తేదీన జన్మించారు. ఆయన పూర్తి పేరు మధుకర్ రామచంద్ర లిమాయే. మధులి మాయె స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న, కాంగ్రెస్ ను ముఖ్యంగా ఇందిరా గాంధీని వ్యతిరేకించిన ప్రముఖ వ్యక్తులలో ఒకరు. ఆయన సోషలిస్ట్ వ్యాసకర్త, సామాజిక కార్యకర్త.

పూణే లోని ఫెర్గుసన్ కళాశాల నుండి విద్యను పూర్తి చేసారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడం వల్ల చదువుకు అంత రాయం ఏర్పడింది. 1940 నుండి 1945 మధ్య కాలంలో నాలుగు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారు. గోవా విముక్తి ఉద్యమం లో పాల్గొని చాలాకాలం జైలు జీవితం అనుభవించారు.

కాంగ్రెస్ పార్టీలో 1938-1939 లలో సభ్యునిగా ఉన్నారు. తర్వాత రాం మనోహర్ లోహియా సోషలిస్ట్ పార్టీలో ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. సోషలిస్టు నేత రామ్ మనోహర్ లోహియా అనుయాయు లైన జార్జ్ ఫెర్నాండెజ్, మధు లిమాయే, రాజ్ నారాయణ్‌లు ఎప్పుడూ కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు. సోషలిస్టు ఉద్యమంలో అంబేద్కర్ ఆవశ్యకతని గుర్తించిన మొదటి వ్యక్తి బహుశ మధు లిమాయే నేమో. 'కమ్యూనిస్టు మానిఫెస్టో' ఎంత ముఖ్యమో అంబేద్కర్ 'కుల నిర్మూలన' కూడా అంతే ముఖ్యమని లిమాయే ప్రకటించారు. అంబేద్కర్ కుల నిర్మూలన కోరుకున్నారు. ఎందుకంటే కుల నిర్మూలన జరగకుండా దేశంలో వర్గాలు ఏర్పడవని, వర్గ పోరాటమూ సంభవించదని భావించారు. గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొని చాలాకాలం జైలు జీవితం అనుభవించారు. మధు లిమాయే బీహార్ లోని బంక లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. మధులిమాయే 1964-1979 తన లోక్ సభ పదవి కాలంలో ఉత్తమమైన వక్తగా ప్రజా సమస్యలు తెలుపడంలో చురుకైన పార్లమెంటేరియేన్ గా పేరు గడించారు. అత్యవసర పరిస్థితి సమయంలో 1975 నుంచి 1977 వరకు జైలులో వున్నారు. తర్వాత జయప్రకాశ్ నారాయణ నాయ కత్వంలో ప్రతిపక్ష పార్టీలను సమైక్య పరిచే ప్రయత్నంలో ప్రముఖ పాత్ర పోషించారు. జార్జ్ ఫెర్నాండెజ్ తో పాటు వివిధ అంశాలపై పని చేసేవారు. అత్యవసర పరిస్థితి తర్వాత కేంద్రంలో అధికారం చేజిక్కించుకున్న జనతా ప్రభుత్వంలో ముఖ్య పాత్రలు పోషించాడు.

మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా ప్రభుత్వం 1979 సంవత్సరంలో కూలి పోవడానికి, జనతా పార్టీలో చీలిక రావటంలో ...జనసంఘ్ - రాష్ట్రీయ స్వయం సేవక్ పార్టీ ద్వంద సభ్యత్వాల కారణాలలో మధులిమాయే పాత్ర ప్రధానమైనది.. జనతా పార్టీలో భాగమైన వారు ఇతర పార్టీలలో గాని, రాజకీయ సంస్థలతో గాని భాగస్వామ్యంలో



ఉండరాదని, మురార్జీ దేశాయ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా సంకీర్ణ ప్రభుత్వం అధికారం నుండి దింపడంలో రాజ నారాయణ్ కృష్ణ కాంత్ తదితర సహచరులతో కలిసి ప్రణాళికలు రూపొందించి సఫలమయ్యారు. జనతా పార్టీలో భాగస్వాములైన జనసంఘ్ నాయకులు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ((ఆరెస్సెస్) సభ్యులుగా ఉండడంతో ద్వంద్వ సభ్యత్వంపై మధులిమాయే లాంటి నేతల అభ్యంతరాలు 1979 లో జనతా ప్రభుత్వం పతనానికి, జనతా కూటమి పతనానికి దారితీసింది.

ఇందిరా గాంధీని ఓడించే ఏకైక లక్ష్యంతో, భిన్న భావజాలాలు కలిగిన పార్టీల కలయికతో ఏర్పడిన జనతా పార్టీ కిచిడీలాంటిదేనని ఆయన నొక్కి చెప్పారు. ఇందిర ఓడి పోవడంతో జనతా పార్టీ చీలిపోవడం ప్రారంభమయింది. వాస్తవానికి లోక్‌సభలో మొరార్జీ దేశాయి ప్రభుత్వానికి మద్దతు నివ్వమని జార్జి ఫెర్నాండెజ్‌కు సలహా ఇచ్చింది మధు లిమాయే. అయితే ఇది జరిగిన కొద్ది గంటలకే సోషలిస్టు నాయకులు మొరార్జీ ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించు కున్నారు. మధు లిమాయే రాజకీయ సిద్ధాంతం, లౌకిక జాతీయవాదం, భారత దేశం యొక్క లౌకిక ఆధారాలపై ఆయనది రాజీలేని వైఖరి. ఆయన రాజ్యాంగంలోని లౌకిక పునాదుల పరిరక్షణకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. కుల వ్యవస్థకు తన లాంటి సోషలిస్టు ప్రధాన శత్రువని ప్రకటించారు. కుల వ్యవస్థ, దాని ఆధారంగా ఉన్న అసమానతలను కూల్చివేసే వరకు భారత దేశంలో ఆర్థిక మరియు సామాజిక సమానత్వం ఉండదని దృఢమైన అభిప్రాయమని నొక్కి చెప్పారు.

మధు లిమాయే తన జీవితమంతా పౌర స్వేచ్ఛ కోసం పోరాడేవారు. పౌరుల స్వేచ్ఛ కోసం దిగువ కోర్టుల నుండి హై కోర్టులలో, సుప్రీం కోర్టులో తన కేసులను వాదించారు. విజయం సాధించారు. మధు లిమాయే విదేశీ విధానంలో... అలీన దేశాల సూత్రములపై ఆధారం, వలసవాద వ్యతిరేకత, ప్రజలందరికీ స్వేచ్ఛ, నిరాయుధీకరణ, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాల రక్షణ, ప్రపంచ శాంతి మున్నగు వాటిలో గట్టి నమ్మకం ఉండేది. రాజకీయ - ఆర్థిక సామ్రా జ్య వాదానికి వ్యతిరేకంగా వలస రాజ్యాల ప్రజల పోరాటం యొక్క పొడిగింపు అయినందున, భారత దేశం తమ విదేశాంగ విధానములో దృఢ వైఖరిని తీసుకోవాలి అని ఆయన పేర్కొనే వారు.

మధులిమాయె రాజకీయ నాయకు నిగా కాక రచయితగా ఆంగ్లము, హిందీ, మరాఠి భాషలలో పుస్తకా లను రచించారు. 1997లో భారత ప్రభుత్వం లిమాయే జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపు విడుదల చేసింది. మధు లిమాయే 1995 జనవరి 8 న్యూఢిల్లీలో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# నాలా ముంపు సమస్యలకు చెక్

### నాలాలకు ఇరువైపులా గోడల నిర్మాణం: అధికారులతో సమీక్షించిన మంత్రి తలసాని

హైదరాబాద్,జనవరి7విజయంన్యూస్: ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న బేగంపేట నాలా పరిసర ప్రాంత ప్రజల వరదముంపు సమస్యకు నాలాల సమగ్ర అభివృద్ధి కార్యక్రమంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయం లో మున్సిపల్ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తో కలిసి జీహెచ్‌ఎంసి, వాటర్ వర్క్స్, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బేగంపేట నాలాకు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎగువ నుండి వచ్చే వరద నీటితో బేగంపేట డివిజన్ లోని బ్రాహ్మణ వాడి, అల్లంతోట బావి, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాలలోని ప్రజలు వరద ముంపునకు గురవుతున్నారని వివరించారు. ఎస్‌ఎన్డిపి కార్యక్రమం క్రింద ఈ నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, ఆయా కాలనీల నుండి స్టార్మ్ వాటర్ పైప్ లైన్, సీసీ రోడ్ల నిర్మాణం వంటి చర్యలతో ఆయా ప్రాంతాల ప్రజలకు వరదముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం చూపినట్లు అవుతుందని మంత్రి తెలిపారు. ఎస్‌ఎన్డీపి ప్రాజెక్ట్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ÷ఎషీరాబాద్ మండల పరిధిలోని భోలక్‌పూర్‌లో గల సోమప్ప మఠం కు చెందిన 3,571 గజాల స్థలంలో సుమారు 130 నిరుపేద కుటుంబాలు ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్నాయని, వీరిలో 53 కుటుంబాలకు 1996 సంవత్సరంలో పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇక్కడ నివసిస్తున్న కుటుంబాల వారు విద్యుత్, నల్లా కనెక్షన్ వంటి సౌకర్యాలు పొందారని చెప్పారు. ఈ స్థలాన్ని జీహెచ్‌ఎంసి స్వాధీనం చేసుకొని, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు. అదేవిధంగా ముషీరాబాద్ మండల పరిధిలోని జీరా కాంపౌండ్ లో సుమారు 70 కుటుంబాల వారు ఎన్నో సంవత్సరాలుగా ఇండ్లను నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారని, వీరికి రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలను కూడా ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ÷శివాదాయ శాఖ కు చెందిన ఈ స్థలాన్ని జీహెచ్‌ఎంసి స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన పరిహారాన్ని చెల్లించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. వీలైనంత త్వరగా స్థల సేకరణ జరిపితే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. రాంగోపాల్ పేట డివిజన్ లోని 134 గృహాల వారు 1994 సంవత్సరంలో రెగ్యులరైజేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్నారని, సుప్రీం కోర్టు లో పలు వివాదాలు పెండింగ్ లో ఉండటంతో ప్రభుత్వం రెగ్యులరైజేషన్ ప్రక్రియ కొనసాగలేదని వివరించారు. సనత్ నగర్ లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణ పనులు, పతే నగర్ వంతెన విస్తరణ, రాణిగంజ్ రైల్వే బ్రిడ్జి పనులను చేపట్టేందుకు రైల్వే, జీహెచ్‌ఎంసి అధికారులతో కలిసి పర్యటిస్తామని మంత్రి తెలిపారు.



# ఆదరణకు నోచుకోని సజీవ చిత్రాల రూపకర్త

## జగిత్యాల చిత్రకళా చిరునామా ఆర్టిస్టు సత్యం



బాల్యంలో బొమ్మలు గీసే ప్రయత్నాలు చేసి కాగితాలు చింపేయడం ఎవరికైనా సహజమే. అయితే పట్టు వదలకుండా అదే కళలో ఆరితేరి దానినే జీవనోపాధిగా మార్చుకొనే చిత్రకారులు మాత్రం కొందరే ఉంటారు. ఒక కళలో నైపుణ్యం ఎన్నో ఏళ్ల శ్రమ, సాధన, సునిశిత పరిశీలనలతోనే సాధ్యమవుతుంది. ఏకాగ్రతలేనిదే కళ కరుణించదు. కళాపుత్రుడిగా రాణించడం జన్మసార్థకతకు చిహ్నం. ఇలా రంగుల రహస్యం తెలిసిన జగిత్యాల కళాకారుల్లో అగ్రతాంబూలం స్వర్గీయ అలిశెట్టి మహారాజుగారిది. ఒక కాలంలో జగిత్యాల నలు దిక్కులు దుకాణాలకు ఆయన రాసిన బోర్డులే ఉండేవి. ఆయన నాటకాల పరదాలవైపు మళ్ళాక ఆయన శిష్యుల్లో కొందరు బోర్డులు రాయడం వృత్తిగా చేసుకొన్నారు. అందులో ప్రముఖులు ఆర్టిస్టు సత్యం. మహారాజుగారి తర్వాత మళ్ళీ అదే స్థాయిలో జగిత్యాల పట్టణం, చుట్టూరా పల్లెలు సత్యం కుంచెతో ప్రాణం పోసుకున్న బోర్డులతో నిండిపోయాయి. పట్టణంలో వాణిజ్య వీధుల వెంట వెళుతుంటే వరుసగా దుకాణాల నొసట సత్యం అక్షరాలు మెరిసిపోయేవి. ఎన్నికల సమయంలో రెండు చేతుల బ్యానర్లు రాసేంత బిజీ అయిపోయేవారు.

సాంకేతిక పెరిగి ఫ్లెక్సీలు రావడంతో చిత్రకారుల కుంచెకు పని తగ్గిపోయింది. కష్టమర్లతో కళకళలాడే చిత్రకళాకేంద్రం సందడి తగ్గిపోయింది. అయితే ఆర్టిస్టు సత్యం కాలం దాడికి చిన్నబోకుండా తన కళకు మరింత సాన బట్టి వ్యక్తుల చిత్రాలు వేయడం వైపు దృష్టి సారించాడు. కీర్తిశేషులైన పెద్దల చిత్రపటాలు సత్యం చేతుల మీదుగా పునస్సృష్టి జరిగి నడింట్లో కొలువుతీరడం ఓ అపురూప సన్నివేశం. చిన్న సైజు ఫోటోను ఇచ్చినా, గ్రూప్ ఫోటోను ఇచ్చినా అందులోంచి కోరినవారి ముఖచిత్రాన్ని పెద్దగా చిత్రించి ఇవ్వడం ఆయన ప్రత్యేకత.

స్వతహా సాహిత్యాభిమాని అయిన సత్యం స్థానికంగా ముద్రించిన పత్రికలకు, పుస్తకాలకు, సావనీర్లకు ముఖచిత్రాలు వేశారు. నిజాం వెంకటేశం ఆధ్వర్యంలో కరీంనగర్ బుక్ ట్రస్ట్ నుండి వెలువడ్డ అల్లం రాజయ్య 'భూమి' కథల సంపుటికి, సామజిక తత్వవేత్త బి ఎస్ రాములు గారి బతుకు పోరు నవలకు ముఖపత్ర రచన ఈయనదే. శ్రీపాద వెంకట్రాజం రచించిన జాజి మల్లెలు అనే పుస్తకానికి కూడా ముఖ చిత్రం వేశారు. స్థానిక వాణిజ్య సంస్థలకు అర్థవంతమైన లోగోలను తయారుచేసి ఇచ్చారు. అవసరార్థం సినిమాహాళ్లలో వేసే స్లైడ్లు తయారుచేయడంలో సిద్ధహస్తుడు. జగిత్యాలకు చెందిన కవి, చిత్రకారుడు



అయిన అలిశెట్టి ప్రభాకర్ కు సత్యం సమకాలికుడు, దగ్గరి మిత్రుడు కూడా. ప్రభాకర్ తొలి కవిత సంపుటి 'ఎర్రపావురాలు' ముఖ చిత్రంలో అలిశెట్టి ప్రభాకర్ అనే అక్షరాలు సత్యంవే.

నిజం చెప్పాలంటే ఎన్ని బొమ్మలు వేసినా కుంచె సంపాదనలో పూర్వ వైభవం రాదు. ఫ్లెక్సీలు సహజ చిత్రకారులకు శాపంగా మారాయనేది కఠోర సత్యం. ఏదో ఉద్యోగం చేసుకుంటూ అదనంగా చిత్రకళను నమ్ముకున్నవారికి ఆర్థిక ఇబ్బందేమీ లేదు కానీ రంగులనే అమ్ముకొని పొట్ట నింపుకొనేవారికి అర్ధాకలి మిగిలింది.

రంగుల ప్రపంచం తప్ప లౌక్యం తెలియని ఆత్మాభిమాని సత్యం. కాలం గడుస్తూ వయసు ఆరుపదుల దాటినా తనకంటూ ఎలాంటి స్థిర చరాస్తులు




కూడబెట్టుకోలేకపోయాడు. నాటి నుండి నేటి వరకు ఎన్ని మార్పులు వచ్చినా ప్రకృతి సహజంగా తనకు అబ్బిన చిత్రలేఖన కళని గత 50 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.

ఆర్టిస్టు సత్యం పూర్తి పేరు తొగిట సత్యనారాయణ. జగన్నాథం, సత్యమ్మ దంపతులకు 1957 లో ప్రథమ సంతానంగా జన్మించారు. 1971 లో చిత్రకళారంగ ప్రవేశం చేసిన సత్యంకు 2021 కళాకారుడిగా స్వర్ణోత్సవ వత్సరం. సిద్దిపేటకు చెందిన ప్రసిద్ధ చిత్రకారుడి కాపు రాజయ్యగారిని తన గురువుగా గౌరవిస్తారు. ఆర్టిస్టుగా సత్యంకు పలు పురస్కారాలు దక్కాయి. అలిశెట్టి ప్రభాకర్ స్మారక పురస్కారంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే, కాళోజి జయతి ఉత్సవాల్లో సన్మానాలు పొందారు. తన కళా వైభవాన్ని చాటే రీతిలో కాళోజి, అలిశెట్టి, ఎస్పీ బాలు, చిన్న జీయర్ స్వామి, పుల్లూరి నారాయణ దాసు చిత్రాలను వేశారు. ఈయన వేసినచిత్రాలతో, చిత్ర ప్రదర్శను ఏర్పాటు చేయాలి. దీనికి అఫ్షికారుల, నాయకుల, స్థానికుల సహకారం అవసరం.

ఆర్థికంగా నిలదొక్కుకోకపోయిన,, మంచి మనసున్న ఆర్టిస్టు సత్యం కు తక్షణం ప్రభుత్వం కళాకారుల పింఛన్ ను మంజూరు చేయాలని, సొంతిల్లు లేని ఆయనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయాలని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు కోరుతున్నారు. ఆర్టిస్టు సత్యం జగిత్యాల గౌరవం, కళా సంపద. ఆయన ఆర్థిక, కౌటుంబిక ఇబ్బందులను గ్రహించి కళాపోషకులు ఆదుకొని ఆదరించవలసిన అవసరం ఎంతో ఉంది.



–ధరన్ గుండేటి

---

## రాఘవ అక్రమాలపై నిరసనల వెల్లువ

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు మద్దీతుగా నిలిచారు. రాఘవకు వ్యతిరేకంగా నినదించారు. అతడిని సంఘ బహిష్కారం చేయాలంటూ నినదించారు. వనమా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, అతడిని రాజకీయాల నుంచి బహిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో బంద్ కొనసాగిస్తున్నాయి. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల ఐకాస ఆధ్వర్యంలో బంద్ చేపట్టాయి. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. బస్సులను అడ్డుకున్నారు. ఈ బంద్‌కు వామపక్షాలు, ప్రజాసంఘాల మద్దతు తెలిపాయి. ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రాఘవను అరెస్టు చేసి రౌడీషీట్ తెరవాలని నినాదాలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం బంద్ దృష్ట్యా ముందస్తు అరెస్టులు చేపట్టారు. కొత్తగూడెం బంద్‌కు అనుమతి లేదంటున్న పోలీసులు... విపక్ష పార్టీల నేతలను అదుపులోకి తీసుకున్నారు. సీపీఐ నేత శ్రీనివాస్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పలువురు ప్రజా సంఘాలు, పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కొత్తగూడెంలో వామపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాజీనామా చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు వనమా రాఘవ అరెస్టుపై హైడ్రామా చోటు చేసుకుంది. రాఘవను అరెస్టు చేయలేదని, ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే గురువారమే రాఘవను అరెస్టు చేశారని, శుక్రవారం కొత్తగూడెం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారని ప్రచారం జరుగుతోంది. వనమా రాఘవేంద్రపై హత్య, ఫోక్సో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎన్డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు డిమాండ్ చేశారు. కుమారుడి అరాచకాలకు నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీని అడ్డుపెట్టుకొని రాఘవేంద్ర అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగారని ఆరోపించారు. రామకృష్ణ కుటుంబ సభ్యులు అందర్ని పొట్టన పెట్టుకున్నారని గతంలో అనేక మంది బాధితులు ఉన్నారని గుర్తు చేశారు. అనేక మంది మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. వనమా రాఘవేంద్రపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ జావీద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వర రావు, నాయకులు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో గతంలో అనేక మంది రాఘవేంద్ర బాధితులు సూసైడ్ నోట్లు రాసి ఆత్మహత్యలు చేసుకున్నారని పోలీసులు, యంత్రాంగం సహకారంతో రాఘవేంద్ర ఇన్ని రోజులు తప్పించు కున్నాడని ఆరోపించారు. ఇటువంటి సంఘటలనకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వనమా రాఘవను అధికారులు కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. వనమా రాఘవను టీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ప్రకటించింది. కాగా, కొత్తగూడెం జిల్లాలో ఈనెల 3వ తేదీన పాల్వంచలోని పాత బజారుకు చెందిన రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య చేసుకొంది. రామకృష్ణ, ఆయన భార్య శ్రీలక్ష్మి, కూతుళ్లు సాహితి, సాహిత్యలు ఆత్మహత్య చేసుకొన్నారు. తమ ఆత్మహత్యకు వనమా రాఘవ కారణమని రామకృష్ణ సూసైడ్ నోట్ రాయడంతోపాటు సెల్ఫీ వీడియో తీసుకుని, అనంతరం బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ వీడియో మీడియాలో ప్రసారమైంది. దీంతో రామకృష్ణ, అతడి కుటుంబం ఆత్మహత్య కేసులో నిందితుడైన టీఆర్ఎస్? లీడర్? వనమా రాఘవ పాల్వంచలోని తన ఇంటి నుంచి పరారయ్యాడు. ఇప్పటికే రామకృష్ణ సూసైడ్? నోట్?, సెల్?ఫోన్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వనమా రాఘవపై 302,306,307 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అతడి కోసం తీవ్రంగా గాలించారు పోలీసులు. తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న రాఘవ అజ్ఞాతంలోకి వెళ్లి ముందస్తు బెయిల్? కోసం ప్రయత్నాలు చేస్తున్నాడనే ప్రచారం సాగింది. ఈ క్రమంలో రాఘవ తండ్రి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్ రావు ప్రజలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. మరోవైపు ప్రతిపక్షాలు వనమాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. పాల్వంచకు చెందిన రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో టీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవేంద్రరావును అరెస్ట్ చేసినట్టు వస్తున్న వార్తలను పోలీసులు ఖండించారు. వనమా రాఘవ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని.. అతడి కోసం పోలీసు బృందాలు ఇంకా గాలిస్తూనే ఉన్నాయని



పాల్వంచ ఏసీపీ రోహిత్ రాజు తెలిపారు. గురువారం సాయంత్రం వనమా రాఘవను అరెస్ట్ చేసి ఖమ్మం తరలిస్తున్నట్టు మీడియాలో వార్తలు వచ్చాయని? ఈ వార్తల్లో నిజం లేదని ఏసీపీ స్పష్టం చేశారు. బహుశా ఆయన తమకు చిక్కకుండా బెయిల్ కోసం ప్రయత్నిస్తూ ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే తాము కౌంటర్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏసీపీ రోహిత్ రాజు తెలిపారు. కాగా వనమా రాఘవను ప్రగతిభవన్‌లోనే దాచిపెట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో వనమా రాఘవను ఎ1గా మార్చాలని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మనవడిని ఒక్కమాటంటే గగ్గోలు పెట్టిన టీఆర్ఎస్ నేతలకు, సీఎం కేసీఆర్‌కు ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటన కనిపించట్లేదా అని ఎంపీ కోమటిరెడ్డి ప్రశ్నించారు.

---

## తెలంగాణలో ధర్మయుద్ధం మొదలైంది



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ గడ్డపైకి వచ్చింది.. భాజపా చేస్తున్న పోరాటానికి మద్దతివ్వడానికేనని శివరాజ్‌సింగ్? చౌహాన్‌పేర్కొన్నారు. ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసింది... బెదిరింపులకు భయపడే పార్టీ భాజపా కాదన్న శివరాజ్ సింగ్.. కేసీఆర్‌కు కలలో కూడా 'బండి సంజయ్' గుర్తుకొస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. తండ్రి సీఎం, కొడుకు మంత్రి, అల్లుడు మంత్రి, ఇంకో బంధువు ఎంపీ.. కూతురు ఎమ్మెల్సీ.. ఆమెను కూడా మంత్రిని చేస్తారేమోనని ఆయన అభిప్రాయపడ్డారు. నేను నాలుగోసారి..కేసీఆర్ నేను కూడా సీఎంనే. నువ్వు రెండోసారి సీఎం కావొచ్చు... నేను నాలుగోసారి సీఎంగా కొనసాగుతున్నా.. మీలాగా సంస్కార హీనంగా వ్యవహరించడం లేదు. భాజపా అంటే బిర్యానీ అనుకున్నావా కేసీఆర్. మేడం సోనియాగాంధీ కూడా ఎందుకింత గాభరా పడుతోంది. పంజాబ్ ప్రభుత్వం ప్రధానమంత్రిని దేశ సరిహద్దులో 20 నిమిషాలు రోడ్డుపై ఆపేస్తే మద్దతిస్తారా? ఇదేనా రాజనీతి. కేసీఆర్.. డబుల్ బెడ్‌రూం ఇండ్ల సంగతేమైంది. నిరుద్యోగ భృతి ఏమైంది. కేజీ టు పీజీ ఉచిత విద్య ఏమైంది. వీటికి జవాబు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. అంతకు ముందు .. బండి సంజయ్ శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి భారీ క్వానాయ్‌తో బయల్దేరారు. కరీంనగర్ జిల్లా జైలు నుంచి విడుదలైన తర్వాత తొలిసారిగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వస్తున్న బండి సంజయ్‌కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. భాజపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడి జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించిందని భాజపా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. ఆ ఘటనలో ఎంతో మంది నేతలు, కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే వరకు భాజపా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎన్ని రకాలుగా అడ్డుకున్నా.. ఇంకా ఎంత అరాచకంగా దాడులు చేసినా.. కాషాయ స్ఫూర్తికి భంగం కలిగించలేరని చెప్పారు. తెలంగాణ పోలీసులు చాలా ధైర్యవంతులు. వాళ్లు.. నక్సల్స్, మావోయిస్టులను సులభంగా పట్టుకోగలరు. వారిని అంతం చేయగలరు. కానీ కొంతమంది మాత్రం తమ ఒంటిపై ఉన్నది ఖాకీ యూనిఫారమ్ అని మరిచిపోయి.. తెరాస కండువా కప్పుకున్నట్లు ప్రవర్తించారు. అది కరీంనగర్ భాజపా కార్యాలయం అనుకున్నారా లేక ఉగ్రవాద స్థావరం అనుకున్నారా? అందులో ఉంది జాతీయ పార్టీ ఎంపీ అని మరిచిపోయారా ఒక ఉగ్రవాదిని ఈడ్చుకెళ్లినట్లు ఈడ్చుకెళ్లారు. మా కార్యాలయంపై దాడి.. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించింది. ఇక్కడ జనరల్ డయ్యర్.. కరీంనగర్ సీపీ. అతన్ని వదిలే ప్రసక్తే లేదు. ఈ రాష్ట్రంలో ఎంపీకే రక్షణ లేదు.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని అరాచకాలకు పాల్పడినా భాజపాను ఎదురించలేరు. బండి సంజయ్‌ను ఎవరూ.. ఆపలేరు. ఆయన పోరాట స్ఫూర్తిని ఎవరూ అడ్డుకోలేరు. మీరెన్ని దాడులు చేసినా.. జైల్లో పెట్టినా.. టైగర్ జిందా హై.. ఔర్ యే టైగర్ వాపస్ బీ ఆయా హై అన్నారు. భాజపా నాయకులకు కేసులు కొత్తకాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఏం తప్పు చేశామని తమను అరెస్టు చేశారని ప్రశ్నించారు. ధర్మయుద్ధంతోనే కేసీఆర్‌తో తాడోపేడో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. జీవో–317తో రాష్ట్రంలోని టీచర్లు, ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సకల జనుల సమ్మె చేసి రాష్ట్రం సాధించి కేసీఆర్?ను సీఎం చేస్తే.. ఇవాళ ఆ ముఖ్యమంత్రే వాళ్ల పాలిట శాపమయ్యారని మండిపడ్డారు. సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వకుండా ఎక్కడో వేరే జిల్లాల్లో ఇచ్చారని మనస్తాపానికి గురై గుండె పగిలి ఉద్యోగులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు భాజపా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేసీఆర్ సర్కార్ జీవో–317ని వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని చెప్పారు. వరిధాన్యం కొనుగోలులో కేసీఆర్ ప్రజలను తప్పుదారి పట్టించారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేర్కొన్నారు. 317జీవోను తీసుకొచ్చి ధాన్యం కొనుగోలు అంశాన్ని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. కొవిడ్ ఆంక్షలు టీఆర్ఎస్ నేతలకు వర్తించవా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నేతల ర్యాలీలకు, రైతుబంధు సంబురాలకు కొవిడ్ రూల్స్ అడ్డంకిగా లేవా? అని నిలదీశారు. సీఎం కుర్చీని అంటిపెట్టుకునేందుకు 24 గంటలు రాజకీయం తప్ప ప్రజలకు మంచి చేసింది లేదు.. బీజేపీకి మద్దతు తెలిపిన సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులను ఎత్తేయాలని సీఎం కేసీఆర్‌ను వెంటాడుతాం అని పేర్కొన్నారు.

తెలంగాణ సీఎం, టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.. దీక్షకు దిగిన సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం.. ఆ తర్వాత జైలుకు వెళ్లిన ఆయన.. జైలు నుంచి విడుదలైన తర్వాత తొలిసారి శుక్రవారం తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం స్వాగత సభ ఏర్పాటు చేసింది.. ఈ సభలో సంజయ్ మాట్లాడుతూ.. మరోసారి ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను టార్గెట్ చేశారు.. కేసులు, అరెస్టులు నీకు ఆయుధాలు అయితే.. జైళ్లనే కేంద్రాలుగా చేసుకొని పోరాడుతాం అన్నారు.. బరితెగించి బలుపు ఎక్కి నిరుద్యోగుల, ఉద్యోగుల ఉసురు పోసుకుంటు న్నావు అంటూ .. నీ పార్టీ ఎంత కేసీఆర్.. అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ మాది, కేంద్రంలో అధికారంలో ఉంది.. గాయపడ్డ, జైలుకు వెళ్లిన కార్యకర్తలు ఎవరు భయపడడం లేదు.. యుద్ధరంగంలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఏ ఉద్యోగుల సకల జనుల సమ్మెతో సీఎం అయ్యావో ఆ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నావు అని కేసీఆర్‌పై బండి సంజయ్ ఫైర్ అయ్యారు.. నేను ఉపాధ్యాయుడు కొడుకుని.. మీ బాధ చూస్తుంటే మా తండ్రి బాధ పడుతున్నట్టే అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం పోరాడుతామని వెల్లడించారు. ఇక, సీపీ, డీజీపీలు సీఎం కేసీఆర్‌కు కొమ్ముకాస్తున్నారని ఆరోపించిన ఆయన.. ఉద్యోగ, ఉపాధ్యాయులారా మీ నాయకులు కేసీఆర్ సంక నాకేతందుకు ఉన్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. 2023లో బీజేపీ అధికారంలోకి వస్తుంది.. ఆ వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులు మళ్లీ మీ సొంత ఇంటికి వచ్చేలా చేస్తామని ప్రకటించారు. నేను నా కార్యాలయంలో దీక్ష చేస్తే కేసీఆర్‌కి ఏమి నొచ్చింది అంటూ మండిపడ్డ ఆయన.. తెలంగాణ సమాజం అంతా కేసీఆర్‌ని తొక్కాలి తొక్కాలి అంటుంది.. కేసీఆర్ నిన్ను వదిలిపెట్టబోం.. నిన్ను జైలుకు శాశ్వతంగా పంపించాలి అని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలకు, వారి కొడుకులకు అరాచకాలు చేయమని కేసీఆర్ లైసెన్స్ ఇచ్చినట్లున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన అండతోనే రాష్ట్రంలో ఇన్ని ఘోరాలు జరుగుతున్నాయని సంజయ్ మండిపడ్డారు.కేసీఆర్ నీ పార్టీ ఎమ్మెల్యే కొడుకు నిర్వాకం వల్ల ఒక కుటుంబం నాశనం అయింది. అయినా నువ్వు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు.. తప్పు చేసిన వారిని ఎందుకు కాపాడుతున్నావు..ఎమ్మెల్యే కొడుకు అయినా, ఎవరైనా సరే తప్పు చేస్తే శిక్షపడాలి. క్రిమినల్ ఎవరైనా క్రిమినల్‌గానే చూడాలి. వెంటనే వనమా రాఘవపై యాక్షన్ తీసుకోవాలి. వనమా రాఘవకు బహిరంగ శిక్ష వేయాలి. మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలి అంటే కఠిన శిక్ష పడాలి.

---

## సీపీఎం కేంద్రకమిటీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

పరిణామాలపై కేంద్ర కమిటీ సమావేశాల్లో చర్చిస్తాం. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపై.. ప్రణాళికలు రూపొందిస్తామని సీతారం ఏచూరి వెల్లడించారు. పార్టీ 23వ మహాసభల ముసాయిదా తీర్మానం రూపొందించి... మహాసభలకు 2 నెలల ముందు డ్రాఫ్ట్ విడుదల చేస్తాం. సభ్యులు ముసాయిదా తీర్మానంపై సవరణలు పంపొచ్చు. ఏప్రిల్‌లో కేరళలో పార్టీ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సమావేశంలో చర్చించనున్నట్లు సీతారాం ఏచూరి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ సీఎం మానిక్ సర్కార్, ప్రకాష్ కారాట్, బృందా కారాట్, బిమన్ బసు, రామచంద్రన్ పిళ్ళై, సుభాషిణి అలీ, బీవీ రాఘవులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

---

## ప్రభుత్వ ఆసుపత్రిలో లో మెరుగైన వైద్య సేవలు:: జిల్లా కలెక్టర్ జి.రవి

మెటుపల్లి జనవరి 07 (ప్రజా మంటలు) : ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రవి అన్నారు. శుక్రవారం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ నిధులతో పాటు హైదరాబాదులోని మాదాపూర్ కు చెందిన నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 12 గదులు తో కూడిన ఐ సి యూ



గదిని మరియు డిజిటల్ ఎక్స్ రే యంత్రాన్ని కోరుట్ల శాసనసభ్యులు మరియు టి.టి.డి.బోర్డు మెంబెర్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కరోన సమయంలో ఐ సి యూ గదులు లేనప్పటికీ వైద్యులు సమర్ధవంతంగా సేవలు అందించారని.ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తి గా వైద్య సేవలు అందించాలని, ఈ ఐ.సి.యు. బెడ్ల ఏర్పాటుకు తోడ్పాటు అందించిన నిర్మాన్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ , మున్సిపల్ అధ్యక్షురాలు సుజాత, డి.ఎమ్.హెచ్.ఓ శ్రీధర్, సూపరిండెంట్ సాజిద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పట్టణంలోని నాక చౌరస్తా గోదావరిఖని రోడ్డులో గల రామాంజనేయ దుగోడ మిషన్‌లో రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల దుగోడ మిషన్‌లో ఉన్న విలువైన కలప దుకాణాన్ని నగర పరిశీలించిన మేయర్ యాదగిరి సునీల్ రావు. పాల్గొన్న నాయకులు నక్క కృష్ణ, ఆలీ మరియు దుగోడ మిషన్ సంఘం నాయకులు



జనగామలోని స్వామి వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల చైర్మన్ ఉడుగుల రమేష్, అధ్యాపకులు శ్రీశైలం, కోట శోభన్, యాదగిరి, శ్రీలత, శ్రావణి, కార్తీక్, వినోద్, జగదీష్

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

**ఇబ్రహీంపట్నం జనవరి 07 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం రైతు వేదిక నందు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కళ్యాణలక్ష్మీ మరియు షాది ముబారక్ చెక్కులు 71 మందికి రూ. 74,08,584/- పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో



పాల్గొన్నవారు ఎంపీపీ జజలా భీమేశ్వరి జగన్ రావు గారు, జడ్పిటిసి కంతం భారతి, వర్షకొండ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారాం, ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షుడు పొన్నికంటి చిన్న వెంకటి, డిప్యూటీ తాసిల్దార్ పద్మ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుగుణాకర్ రావ్, ఆర్.ఐ. భూమేశ్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాలకు 'ఇగురం' పుస్తకాల వితరణ

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** గంగాడి సుధీర్ రచించిన ఇగురం కథా సంపుటి ఈ మధ్యే ఆవిష్కృతమైంది. మధ్యతరగతి జీవితాలు, తెలంగాణ గ్రామీణ




వ్యవసాయ నేపథ్యాల్ని వివరించే ఈ పుస్తకాన్ని సమాజానికి, విద్యార్థులకు చేరవేయాలనే ఆకాంక్షతో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం తన వితరణని ప్రకటించింది. టీడీఎఫ్ యూఎస్ఏ అధ్యక్షురాలు కవితా చల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రూపుదాల్చింది. ముప్పై వేల విలువగల పుస్తకాలను మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా బీసీ గురుకులాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విదంగా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం వ్యవస్థాపక సభ్యులు మురళి చింతలపాణి 'ఇగురం' పుస్తకాలను మంత్రి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య బట్టుకు అందజేసారు.

## మాల మహాసభ తెలంగాణ ఇంచార్జిగా తాటి కుమార్

**జనగామ జనవరి 07( ప్రజామంటలు):** మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న జనగామకు చెందిన తాటి కుమార్ ను తెలంగాణ రాష్ట్రానికి ఇంచార్జిగా మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు నియమిస్తున్నట్లు శుక్రవారం నియామక పత్రం పంపించారు. ఈ సందర్భంగా తాటి కుమార్ ప్రజామంటలు రిపోర్టర్ జి.కృష్ణ తో మాట్లాడుతూ నియామకం ద్వారా మాల మహాసభ పక్షాన తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని అప్పగించడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మాల మహాసభ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అతని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో బీజేపీ దళిత మోర్చా



జిల్లా అధ్యక్షుడు ముక్క స్వామి, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి కందుల తిరుపతి, మాల మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం స్వామి, ముత్యం నాగభూషణం, తాటి రాజు,ఎండబట్ల పరుశరాములు, శ్రీనివాస్, తాటి కనుకస్వామి, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నారాయణ పాఠశాల విద్యార్థులకు వాక్సినేషన్

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** 15-18 మధ్య వయస్కులకు టీకా వేయాలనే ప్రభుత్వ నిబంధనల మేరకు జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ లో గల నారాయణ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు వాక్సినేషన్ వేయడం జరిగిందని ఎ.ఎన్.ఎం. శ్రావణి తెలిపారు. పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న23 మంది విద్యార్థులకు మొదటి డోసు గా వాక్సిన్ వేయించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి జీఎం గోపాలరెడ్డి, ఎజీఎం చైతన్య, కోఆర్డినేటర్ లు రాజు,స్రవంతి, ఆర్.ఐ సత్యం, అకాడమిక్ డీన్ చిన్నన్న, ఆశా వర్కర్ శ్రీలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రధాని మోడీకి పంజాబ్‌లో అడ్డుగా నిలిచిన ఆందోళనకారుల లక్ష్యం ఏంటి..?

**- బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** రైతులకు మేలు చేసే చట్టాలను రద్దు చేసిన అనంతరం కూడా పంజాబ్లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో నిరసన కారుల ఆందోళన ఎందుకు? ఏ ఎజెండా అమలు కోసం ప్రధానికి అడ్డుగా వెళ్ళింది, వారి లక్ష్యం, ఆంతర్యం ఏమిటో దేశ ప్రజలందరూ గ్రహించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర కోరారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ.... పంజాబ్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు, శంకు స్థాపన కోసం ప్రధాని మోడీ ఆ రాష్ట్రానికి పర్యటన కోసం వెళితే నిరసనకారులు అడ్డుకోవడంలో ఆంతర్యం ఏమిటని? వ్యవసాయ చట్టాలను రద్దు చేసినా కూడాప్రధాని మోడీ పర్యటన లో పంజాబ్ లో నిరసన చేసే అవసరం ఏముంది అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విచ్చిన్నకర



శక్తులతో కలిసి పని చేస్తుందని, పక్కా ప్రణాళిక ప్రకారమే ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకోవాలని చూసిందని పేర్కొన్నారు. పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని మోడీ భద్రత పట్ల వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు దారి తీస్తుందని, భద్రతా ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందా..? లేక ఏమైనా కుట్ర చేసిందా..? అనే అనుమానాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ప్రధాని రూట్ మ్యాప్ మారినా ఆందోళనకారులకు ఆ మార్గం, సమయం గురించి తెలియడం, ప్రధాని కాన్వాయ్ పర్యటన లో పంజాబ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి లేకపోవడం, ఆందోళన కారుల గురించి జరుగుతున్న పరిణామాలను పంజాబ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడానికి ఫోన్ చేసినా స్పందించకపోవడం లాంటి అనేక అంశాలు అనుమా నానికి తావిస్తున్నా యన్నారు. పంజాబ్లో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా జరిగిన పరిణామాలను లోతుగా దర్యాప్తు చేయాలని దర్యాప్తు సంస్థలను ఆయన కోరారు.

# సంక్రాంతి సెలవుల్లో టీకాలు వేసుకోండి

### వ్యాక్సినేషన్‌ను సామాజిక బాధ్యతగా భావించండి

### స్టూడెంట్స్కు వైద్యాధికారుల విజ్ఞప్తి

**సికింద్రాబాద్ జనవరి 07 (ప్రజామంటలు):** శనివారం నుంచి ప్రారంభం కానున్న సంక్రాంతి సెలవుల్లో 15-18 ఏండ్ల గ్రూప్ టీనేజ్ స్టూడెంట్స్ నిర్లక్ష్యం చేయకుండ తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని బోయిగూడ



శ్రీసాయి విజ్ఞాన్ కాలేజీలో స్టూడెంట్స్కు టీకా ఇస్తున్న సిబ్బంది

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డా.ఆశా జ్యోతి విజ్ఞప్తి చేశారు. థర్డ్వేవ్ ఒమిక్రాన్ రూపంలో విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. టీకా తీసుకోవడం వలన తమను తాము రక్షించుకోవడమే కాకుండా ఎదుటి వారిని కూడా కాపాడినట్లు అవుతుందన్నారు. ఎలాగు స్కూల్స్, కాలేజీలు లేనందున టీకా తీసుకొని ఇంట్లో రెస్ట్ తీసుకునే అవకాశం ఉంటుందని, ఈ ఛాన్స్‌ను స్టూడెంట్స్ వినియోగించుకోవాలన్నారు. శుక్రవారం తమ సెంటర్ పరిధిలోని స్కూల్స్లో 35 మంది టీనేజర్స్‌కు కోవాగ్జిన్ వ్యాక్సిన్ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఐడీహెచ్ కాలనీ లోని గాంధీ హెల్త్ సబ్ సెంటర్ పరిధిలోని 9 ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ తో పాటు పద్మారావునగర్ లోని శ్రీసాయి విజ్ఞాన్ జూనియర్ కాలేజీ లో మొత్తం 315 మంది టీనేజర్స్ స్టూడెంట్స్ కు టీకా ఇచ్చినట్లు వైద్యాధికారి డా. కిరణ్ తెలిపారు. కోవిన్ పోర్టల్ లో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోకపోయిన పర్వాలేదని, నేరుగా తమ హెల్త్ సెంటర్ కు వచ్చిన వారికి తామే రిజిస్ట్రేషన్ చేసి, టీకా ఇస్తామన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఎర్రబెల్లి

### ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

**వేలేరు జనవరి 07 (ప్రజామంటలు):** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలో మండలం, హుస్నాబాద్ ఎమ్మెల్యే పరిధిలోని గ్రామం అదే ఎర్రబెల్లి గ్రామం. కానీ అభి



వృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎందుకంటే ఆ గ్రామం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉంది. మండలం స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలో ఉంది. గ్రామంలో ఎదైనా సమస్య ఉంటే గ్రామస్థులు ఎవర్ని కలవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు....**

ఎర్రబెల్లి గ్రామం నుండి వేలేరు మండల కేంద్రానికి వచ్చే దారి ప్రమాదకరంగా ఉంది. ఎర్రబెల్లి గ్రామం నుండి మండల కేంద్రంలో వివిధ పనులపై ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, పాఠశాలకు వచ్చే విద్యార్థులు జాజిరేణి కుంట కట్ట మీదుగా వేలేరు మండల కేంద్రానికి రావాలి. కాని ఎర్రబెల్లి గ్రామం నుండి వచ్చే ప్రధాన రహదారి మట్టి రోడ్డు కావడం మధ్యలో జాజిరేణి కుంట కట్ట పూర్తిగా నెర్రలు బారి ప్రమాదస్థాయికి చేరుకుంది. దీంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో అని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ఆర్టీసీ బస్సులు కూడా రాకపోవడంతో ప్రజలు ప్రైవేటు వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలకు గురై ప్రాణాలు కొల్పోయిన ఘటనలు అనేకం. అలాగే గ్రామస్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుండటంతో ప్రైవేటు వాహనదారులు అధిక చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. గ్రామం నుండి మండల కేంద్రానికి గుంతల రోడ్డుపై ప్రయాణించాలంటే ఒళ్లు హూనం కావాల్సిందే. గ్రామానికి చుట్టు దారులు ఉన్నా అన్ని దారులు మట్టిరోడ్డులే కావడం గమనార్హం. అవి కూడా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్య క్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం గ్రామానికి అతిచేరువలో ఉన్నా కూడా గ్రామానికి సరైన రోడ్డు సదుపాయాలు లేకపోవడం గమనార్హం.

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికి జరిగే ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులు ఎర్రబెల్లి గ్రామం నుండే రాకపోకలు చేస్తున్నా రోడ్డు సరిగా లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన ఉప సర్పంచ్ అల్లం సతీష్....**

గ్రామంలోని పలు సమస్యలను, ప్రధానంగా మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు సమస్యను స్థానిక ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే రాజయ్య దృష్టికి తీసుకెళ్లినా కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వనమా రాఘవేంద్రరావును శిక్షించి, రౌడీ షీటర్ ఓపెన్ చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి పోనగంటి కేదారి డిమాండ్**

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** మనిషి రూపంలో ఉన్న మానవ మృగం వనమా రాఘవేంద్ర రావును కఠినంగా శిక్షించి అతనిపై రౌడీ షీటర్ ఓపెన్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోనగంటి కేదారి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నివసిస్తున్న రామకృష్ణ కుటుంబ సభ్యుల బలవన్మరణానికి ప్రధాన కరణమైన వనమా రాఘవేంద్రరావు ను శిక్షించడానికి ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తక్షణమే పూనుకోవలని సంఘటన పై సమగ్రమైన విచారణ జరపాలని రామకృష్ణ కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారణమైన వనమా రాఘవేంద్ర రావును కఠినంగా శిక్షించాలని కేదారి డిమాండ్ చేశారు. వనమా వెంకటేశ్వరరావు మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నపటికీ నియోజకవర్గంలో, జిల్లాలో రాఘవేంద్రరావు



ఆగడాలకు, అకృత్యాలకు, దౌర్జన్యానికి అడ్డు అదుపు లేకుండా పోయిందనే బలమైన ఆరోపణలు ఉన్నాయని, గతంలో ఆయనపై అనేక కేసులు నమోదు అయినా యని, గత నేర చరిత్రపై పోలీసులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా విచారించాలని, కేవలం అరెస్టు చేయ డమే కాకుండా కేసులన్నీ విచారణ జరిగేదాకా బెయిల్ ఇవ్వకుండా చూడాలని చూదాలని తన కుమారుడు చేసిన దుర్మార్గాపు పనులకు, రామకృష్ణ కుటుంబ సభ్యుల మృతికి పూర్తిగా నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కేదారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మున్సిపల్‌లో కార్మికులకు పెరిగిన వేతనాలు వచ్చినందున నగర మేయర్ యాదగిరి సునీల్ రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన కార్మిక నాయకులు




జగిత్యాల జిల్లా కేంద్రంలో జ్యోతి హైస్కూల్, ఐఐటీ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విద్యార్థినీవిద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగ వల్లులతో అలంకరించారు. పతంగి ఆకారంలో విద్యార్థులు కూర్చొని ఉండడం ఆకట్టుకుంది. పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ హరిచరణ్ రావు, శ్రీధరరావు, మౌనిక రావు, అజిత, ఉపాద్యాయులు, విద్యార్థులు

# విజ్డమ్ విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ఇండియన్ నేవీ లో సెలెక్ట్ అయిన విద్యార్థికి సన్మానం

**కొడిమ్యాల జనవరి 07 (ప్రజామంటలు):** కొడిమ్యాల లో గల విజ్డమ్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు చేయడం జరిగింది. దానితోపాటు పాఠశాలకు సంబంధించిన 9వ తరగతి మరియు 10వ తరగతి చదువుతున్న 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు కరోనా వ్యాక్సిన్ వేయించడం జరిగింది. మరియు విజ్డమ్ విద్యాసంస్థలో చదువుకొని ఇండియన్ నేవీ కి సెలెక్ట్





అయిన వి. రవిచంద్ర ను పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్ మరియు ఎక్ బాల్ ఖాన్, లు సన్మానించడం జరిగింది. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్.సి కార్పొరేషన్ ఈడి లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొడిమ్యాల మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు మహేష్, పార్టీ ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, మాజీ ఎంపీటీసీ సురేష్, యూత్ నాయకుడు వినోద్, తదితరులు

# పేకాట రాయుళ్ల పట్టివేత

**చిగురుమామిడి జనవరి 07 (ప్రజామంటలు):** బొమ్మనపల్లి గ్రామములో పేకాట ఆడుతూ పట్టుబడిన బొమ్మనపల్లి కి చెందిన కసిపాక ఐలయ్య, బండి చేరాలు, కొంకటి



రవి, తాటిపెల్లి కిషన్, యంసాని భాస్కర్, ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి పేక ముక్కలు, రూ.12490 సీజ్ చేయడం జరిగిందని చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుళ్లు మహేందర్, ప్రకాష్, పాషా, మురళి, కలిసి అక్కడికి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగింది. పేకాట, గుట్కా, గంజాయి, లాంటి అసాంఘిక కార్యకలాపాలు ఎవరు చేసినా ఉపేక్షించబోమని ఎస్సై తెలిపారు.




ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐగా బాధ్యతలు తీసుకున్న రాపల్లి ఉమా సాగర్



తరిగొప్పులలో రైతుబంధు వారోత్సవాల్లో మరియు అక్కరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో రంగవల్లుల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ జొన్నగాని హరిత సుదర్శన్ గౌడ్

# జవహర్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని స్థానిక జవహర్ విద్యా మందిర్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయబద్ధమైన దుస్తులను ధరించి వచ్చారు. చిన్నారి హరిదాసు వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ.... అందరికీ మకర సంక్రాంతి శుభా(కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బోయినపల్లి జగన్మోహన్ రావు సంధ్యారాణి ఉపాధ్యాయులు రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, పవన్, మనోజ్, శ్రీహరి మాలతి, సువర్ణ, ప్రత్యూష, రజిత, కరుణ, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





భారతీయ జనతాపార్టీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కొక్కు గంగాధర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అల్లె భాస్కర్

# విద్య, వైద్యం,సేవకు ప్రెస్టన్ సంస్థ సహకారం: బక్క ప్రవీణ్ కుమార్

**జనగామ జనవరి 07 (ప్రజామంటలు:** విద్య, వైద్యం సేవ కార్యక్రమాల కొరకు ప్రెస్టన్ విద్యా సంస్థ పాస్టర్లకు సహకారం అందిస్తుందని జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన జనగామ పాల



సమాజ బాప్టిస్ట్ పాస్టర్ ల సహవాసములో బక్క ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... సమాజంలో విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కావాలని, సేవ ద్వారా ఆత్మీయ మేలు పొందాలని ఆయన కోరారు. ఈకాగర్యక్రమంలో పాస్టర్స్ బి. జార్జ్, పి. సాల్మోన్, యేసు దాసు, కె. సంజీవ్ కుమార్, జనగామ ఫీల్డ్ నాయకులు దామెర జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామములో రైతుబంధు వారోత్సవాలు

**తరిగొప్పుల జనవరి 07 (ప్రజామంటలు):** మరియపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బందు వారోత్సవాలను ముగ్గుల పోటీలతో సర్పంచ్ బీరెడ్డి జార్జ్ రెడ్డి ప్రారంభం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.... పేదల సంక్షేమనికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, కల్యాణలక్ష్మి, కేజీ టు పీజీ ఎడ్యుకేషన్, ఆసరా పెన్షన్స్ మరియు కేసీఆర్ కిట్ లాంటి అనేక పథకాలను సద్వినియోగం చేసుకొని తెలంగాణ ను స్వర్ణ మయం చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏ. మహేందర్, ఏఎన్ఎం రాధిక, అంగన్వాడీ టీచర్ సంధ్య, ఆశ వర్కర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

**అబ్దుల్ నాగారం గ్రామంలో.....**

సర్పంచ్ అర్జుల రమ-సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు బంధు సంబరాలు రైతులు సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రేష్మ, గ్రామ రైతు కో-ఆర్డినేటర్ దూదిపాల మహిపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్, మూల మహేష్, బాలయ్య, తాళ్లపల్లి అనిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు కన్నారపు పరశురాములు మాదిగ తల్లి కీర్తిశేషులు కన్నారపు ఎల్లమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

# నాబార్డు రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొడిమ్యాల జనవరి 07 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక సింగిల్



విండో కార్యాలయంలో కార్యవర్గ సమావేశంలో, నాబార్డు మరియు కేడీసీసీ బ్యాంక్ ద్వారా మంజూరైన రుణాలను రైతులు తీసుకొని సక్రమంగా వాడుకొని సకాలంలో తిరిగి చెల్లింపు చేసి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో వైస్ చైర్మన్ గడ్డం కవిత, డైరెక్టర్లు ఈరు శంకరయ్య, గుగ్లోత్ శంకర్, సింగీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, పర్లపెల్లి ఆనందం, దుబ్బాక రాధ, పాదం శ్రీనివాస్, మహంకాళి గంగారాజం, కనకట్ల రమేష్, సీ.ఈ.వో. వొడ్నాల గంగాధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ జిల్లా దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లోని గ్రామాల్లో దేశానికే అన్నం పెట్టే రైతన్న ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన రైతుబందు సంబరాలు.

# వనమా రాఘవపై హత్యానేరం కేసు నమోదు చేయాలి

**పాలకుర్తి జనవరి 07 (ప్రజామంటలు):** ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్యకు కారకుడైన అధికార పార్టీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవ రావుపై హత్య నేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ (యంయల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి



మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఆ పార్టీ కమిటీ సమావేశం ఐప్వా జిల్లా కార్యదర్శి అనంతోజు రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అండతో అతని కుమారుడు అనేక అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని, కుమారుడి దౌర్జన్యాలకు బాధ్యత వహిస్తూ కొత్తగూడెం ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచకు చెందిన రామకృష్ణ కుటుంబం సజీవదహనం అవడానికి కారణమైన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని వెంకటేశ్వరరావుతో రాజీనామా చేయించాలని, నిందితుడిపై నిర్భయ చట్టం, హత్య నేరం కింద కేసులు నమోదు చేయాలని, రామకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగి నాలుగు రోజులైనా రాఘవను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మాన్యపు బుజేందర్, మండల కార్యదర్శి జీడి సోమయ్య, పట్టణ కార్యదర్శి దుస్సా శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా బండి సంజయ్ ఫెయిల్

## రెండున్నర ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధికి చేసింది గుండుసున్నా : మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** రాష్ట్రం మొత్తంలో 317 జీవో అమలు అవుతుంటే రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపీ బండి సంజయ్ హైదరాబాదులోని పార్టీ ఆఫీసులో దీక్ష చేయకుండా కరీంనగర్‌లో చేయవలసిన అవసరం ఎందుకో



ప్రజలకు సమాధానం చెప్పాలని కరీంనగర్ మేయర్ వై. సునీల్ రావు ప్రశ్నించారు. నగరంలో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేయర్ సునీల్ రావు మాట్లాడారు. రెండున్నర ఏళ్లలో ఎంపిగా బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు.

దీక్షా సమయంలో తలను గోడకు బాదుకోవడం లాంటి విన్యాసాలను రాష్ట్ర ప్రజలు గమనించారని అన్నారు. అలజడి, అల్లర్లు సృష్టిస్తూ హింస రాజకీయాలకు పాల్పడుతూ, ప్రజల్లో విద్వేషాలు రగిల్చి కరీంనగర్ పరువు తీస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ నగర అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తున్నారని, అలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఉద్యోగులపై కపట ప్రేమను నటిస్తున్నారని, జాతీయ నాయకులు పరా మర్శించడం వల్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సానుభూతి మెప్పు పొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# పెంబర్తిలో జిల్లా స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలు

## వయసుతో నిమిత్తం లేదు



**జనగామ జనవరి 07 (ప్రజామంటలు):** "అభినందన" సోషల్ సర్వీస్ సొసైటీ పెంబర్తి ఆధ్వర్యంలో ఈనెల 11న జనగామ జిల్లా స్థాయి రంగవల్లుల పోటీలు హస్తకళా క్షేత్రం పెంబర్తి గ్రామంలో హస్తకళల రాష్ట్ర ప్రభుత్వ పురస్కార గ్రహీత అయిలా అనంతా చారి సౌజన్యంతో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు అయిల సోమనర్సింహ చారి ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు కీ.శే. అయిల శోభారాణి స్మారక నగదు పురస్కారాలు అందించనున్నారని తెలిపారు. ప్రథమ బహుమతి 2000 రూపాయల నగదు, ఒక షీల్డు, ద్వితీయ బహుమతి 1500 రూపాయల నగదు, ఒక షీల్డు, తృతీయ బహుమతి 1000 రూపాయలు, ఒక షీల్డు ఇస్తారని, పాల్గొన్న వారందరికీ మొమెంటోలతో సత్కరిస్తామని తెలిపారు. పోటీలలో పాల్గొనువారు వయసుతో నిమిత్తం లేకుండా అన్ని వయసుల వారు పాల్గొనవచ్చునని, ముగ్గు విస్తీర్ణం కన్నా భావ చిత్రానికే ప్రాధాన్యత ఉంటుందని, ప్రకృతి, సంస్కృతి, జాతీయత, మేళవించేలా ఎలాంటి భావ చిత్రమైనా ప్రదర్శించవచ్చునని తెలిపారు. ముందుగా పేరు నమోదు చేసుకుని పోటీలో పాల్గొనువారికి రంగుల సామగ్రిని నిర్వాహకులే అందిస్తారని, ఈనెల 9వ తేదీ సాయంత్రం 5:00 గం.లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 98484 80442 నెం. లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సోమనర్సింహ చారి ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతు బంధు రైతుల పాలిట వరం, కేసిఆర్ బరోసా

## - ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని చింత



కుంట కమాన్ పూర్, మల్కాపూర్ గ్రామాలలో కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ఆధ్వర్యంలో రైతు బంధు సంబరాలు ఘనంగా నిర్వహించినారు. చింతకుంటలో గ్రామపంచాయతీ ముందు మహిళలు ముగ్గులు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. రైతు బంధు తో రైతులకు పెట్టుబడి సాయం అందించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రైతుల కోసం యాభై వేల కోట్ల రూపాయలు పంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కు మాత్రమే సాధ్యమైందని ఎంపీపీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్, సర్పంచ్ మంజుల సమ్మయ్య, ఎంపిటిసిలు పట్టం శారద లక్ష్మీనారాయణ,తిరుపతి నాయక్, ఏవో రంజిత్ కుమార్, ఎంఈఓ మధుసూదనాచారి, ఏఈఓ రాము, రాజేంద్రప్రసాద్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, కొత్తపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మంగ మునిందర్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# సోమన్న హుండీ ఆదాయం రూ.16,30,006

**పాలకుర్తి జనవరి 07 (ప్రజామంటలు):** సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.16,30,006 వచ్చినట్లు ఆలయ ఇంచార్జి ఈవో బి.



లక్ష్మీ ప్రసన్నతెలిపారు. ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ ఆదాయాన్ని, దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం.అనిల్ కుమార్ పర్యవేక్షణలో లెక్కించారు. 2021 సెప్టెంబర్ 21 నుండి 2022 జనవరి 06 వరకు భక్తులు సమర్పించిన కానుకలు, 108 రోజుల ఆదాయం లెక్కించారు. హుండీల ద్వారా మిశ్రమ బంగారం 37 గ్రాములు. మిశ్రమ వెండి 1 కేజీ 462 గ్రాములు. అమెరికా 06 డాలర్లు, యూఏఈ 3 దినారం, ఆస్ట్రేలియా 1 డాలర్, యూకే 4 పౌండ్స్ వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయచైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ వీరమనేని కాంతారావు, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది రాములు, శ్రీనివాస్, మహబూబాబాద్ కు చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం లోని బ్రహ్మణ వీధి లోగల నారాయణ ఉన్నత పాఠశాలలో ఈ కిడ్స్ ఆధ్వర్యంలో అకాడమిక్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా స్థానిక ఎంఈఓ మధుసూదనా చారి హాజరు అయ్యి సంక్రాంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతో పాటు మన సాంప్రదాయాలు, సంస్కృతి నేర్పాలని వాటితోనే క్రమశిక్షణ మంచి నడవడిక కలిగి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినం దించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయూబ్ సంక్రాంతి పండుగ సందర్భంగా పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్లు రవళి ప్రియ, లూసీ, వినోద,ప్రత్యూష, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# ఉచిత గ్యాస్ పొయ్యి, సిలిండర్ పంపిణీ

**కొడిమ్యాల జనవరి 07 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన ఉచిత గ్యాస్ పొయ్యి సిలిండర్ లను లబ్దిదారులకు మండల బీజేపీ సీనియర్ నాయకులు శుక్రవారం అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బూస గంగాధర్ చెన్న దేవేందర్, ఓబిసి మండల అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, అడ్డగట్ట రమేష్, మార్గం ఆశాలు, మల్లేశం, రవీందర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇ-ఆటోరిక్షాలు పంపిణీ చేసిన మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ జనవరి 07 ( ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం అత్యంత వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుంది. ఎంబీసీల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఇ-ఆటో రిక్షా పథకంలో 60 శాతం సబ్సిడీతో 24 వేల 952 రూపాయల మొత్తం వెచ్చించి ఇ-ఆటో రిక్షాలను ఈరోజు హైదరాబాద్ సంక్షేమ భవన్లో జరిగిన కార్యక్రమంలో 12 మంది



లబ్దీదారులకు మంత్రి గంగుల కమలాకర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎంబీసీ కార్పోరేషన్ సీఈవో మల్లయ్య భట్టు, వడ్డెర ఫెడరేషన్ ఎండీ బాలాచారి, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ఎండి విమలాదేవి, ఎస్బీఐ ఏజీఎం శ్రీనాథ్, మహీంద్రా సంస్థ ప్రతినిధి నాగేశ్వర్ రావు, లబ్దీదారులతో పాటు ఎంబీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారులకు చెక్కులు అందజేసిన చైర్మన్

**చిగురుమామిడి జనవరి 07 (ప్రజామంటలు):** చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం గొర్రెల పెంపకం దారులకు 14 లక్షల రూపాయల చెక్కును సహకార సంఘం అధ్యక్షుడు జంగా



వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... సంఘం ద్వారా గొర్ల పెంపకం,డైరీ యూనిట్లకు, క్రాప్ లోన్స్ అందిస్తూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పాలకవర్గం అందరికీ అందుబాటులో ఉంటూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ చిట్టిమల్ల శ్రీనివాస్ గుప్తా, సంఘం సీఈవో కాటము నరసయ్య, చేపూరి కుమార్ పాల్గొన్నారు.

# వివిధ రకాల ఫలాలతో శ్రీ వెంకటేశ్వరుని అలంకారం



**హైదరాబాద్ జనవరి 07 (ప్రజామంటలు):** ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శుక్రవారం ఆనంద్ బాగ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్టును వివిధ ఫలాలు, డ్రై ఫ్రూట్స్ తో మత్స్యావతార రూపంలో అలంకరించారు. జామ ఫలాలు, సెబులు సంత్రాలు, కాజులు బాదాములు, ఖర్జూరాలు, తదితర ఫలాలతో మూలవిరాట్టును మత్స్య అవతారం రూపకల్పన చేశారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మూలవిరాట్టును దర్శించుకుని నేత్రానంద భరితులయ్యారు. విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యులు తీర్థ ప్రసాద వితరణతోపాటు ఆశీర్వచనం గావించారు.

# నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ఆగయ్య

## అభినందించిన సీఐ బాలాజీ వర ప్రసాద్

**జనగామ జనవరి 07 (ప్రజామంటలు):** జనగామ మండలం మరిగడికి



చెందిన ఆటో డ్రైవర్ ఆగయ్య తమ ఆటోలో ప్రయాణం చేస్తున్న గర్ల్స్ హైస్కూల్ చెందిన టీచర్ విలువైన హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయారు. ఆ బ్యాగ్ ను చూసిన ఆగయ్య పోలీస్ స్టేషన్ లో అందజేసి నిజాయితీ చాటుకున్నారు. స్కూల్ టీచర్ కి సమాచారం అందించగా, ఎస్.ఐ. బి. ప్రవీణ్ సమక్షంలో బ్యాగ్ ను తిరిగి స్కూల్ టీచర్ కి అప్పగించారు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ అగయ్యను జనగామ సీ.ఐ. బాలాజీ వరప్రసాద్ అభినందిచారు.

# ముక్కోటి ఉత్సవ సమీక్షా సమావేశం

**ధర్మపురి జనవరి 07 (ప్రజామంటలు):** ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానములో "ముక్కోటి ఏకాదశి" పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్ల విషయములో శుక్రవారం దేవస్థాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార్లతో పలు అంశాలపై చర్చించారు. కరీంనగర్ డీసీఎంఎస్



చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మెన్ ఇందారపు రామన్న, సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ శాఖ సానిటేషన్ ఇన్స్పెక్టర్ గంగాధర్, డిప్యూటీ తహశీల్దార్, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాకేష్, దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్, దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ వేదిక అలంకరణ, క్యూలైన్ల నిర్వహణ ఇతర అంశములను పరిశీలిం చారు. ప్రభుత్వ ఉత్తర్వులు, దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోవిడ్ నిబంధనలనను అను సరిస్తూ ఉత్సవ ఏర్పాట్లు చేయుటకు నిర్ణయించారు.

# ఎన్నారై మిత్రుడి ఔదార్యం

## 10 మంది పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**ధర్మపురి జనవరి 07 (ప్రజామంటలు):** పాఠశాలకు దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ వస్తున్న పేద విద్యార్థులకు అమెరికాలో ఉంటున్న తూర్పు గోదావరి జిల్లాకు చెందిన భమిడి సురేష్ సాయంతో సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ ఆధ్వర్యంలో శు



క్రవారం పది సైకిల్స్ పంపిణీ చేశారు. అమెరికాలో ఉంటున్న భమిడి సురేష్ తన తండ్రి ప్రభాకర్ రావు మొదటి వర్ధంతి సందర్భంగా తమ పక్షాన పేద వారికి రూ. 50 వేలు సాయం అందిస్తామని, అందుకు నిరుపేదలను గుర్తించి సాయం అందేలా చూడమని తన ఫేస్ బుక్ మిత్రుడైన రేణికుంట రమేష్ ను ఫోన్ ద్వారా సంప్రదించి 50 వేలను పంపించారు. రమేష్ వాటితో 10 సైకిళ్లను కొనుగోలు చేసి పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు చెరుకు రాజన్న తో కలిసి పంపిణీ చేశారు.

# పాలకుర్తిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ నాగిరెడ్డి

**జనగామ జనవరి 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలో రాష్ట్ర



పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఎం.జి.ఎన్.ఆర్, ఇజిఎస్ నిధుల ద్వారా 5 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎంపిపి నల్లా నాగిరెడ్డి,జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పాలకుర్తి జడ్పీటీసి పుస్కూరి శ్రీనివాస్ రావు,మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు యం.డి మదార్, గ్రామ ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, గ్రామ ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, పాలకుర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, కమ్మగాని రమేష్, వీరమనేని హనుమంతరావు, బెల్లి యుగేందర్, బండి మమత, సలేంద్ర సోమన్న, ఎడవల్లి కృష్ణ, గాదెపాక శ్రీనివాస్, గాదెపాక యాకయ్య పాల్గొన్నారు.

# ఆశ్రిత ఎంటర్ ప్రైజేస్ ప్రారంభోత్సవం

**వేలేరు జనవరి 07 (ప్రజామంటలు):** మండల కేంద్రము లోని అంబేడ్కర్ సెంటర్ వద్ద



ఆశ్రిత ఎంటర్ ప్రైజేస్ లూబ్రికెంట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ లు హాజరయ్యారు. ఆర్సీఎమ్ చర్చి రెవ. ఫాదర్ ఎర్ర కిరణ్ కుమార్ ఆశీస్సులతో ప్రారంబోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, అందుబాటులో అతి తక్కువ ధర నాణ్యమైన మన్నికైన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వార్డు మెంబర్ జోగు ప్రసాద్, చర్చి కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్, సిస్టర్స్ మాజీ ఎంపీపీ దండ భాగ్యలక్ష్మి బుచ్చిరెడ్డి, కోయ్యడ అశోక్, వేణు, రమేష్, వెంకటేష్, అందే రాజు, శ్రీకాంత్, సలీం మాలిక్, రవి, సది, సంపత్, శంకర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టైరు పేలి మురుగు కాలువలోకి

# దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

### డ్రైవర్ పరిస్థితి విషమం - 44 మంది ప్రయాణికులు సురక్షితం



**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నుండి 44 మంది ప్రయాణికులతో ఖానాపూర్ గుండా నిర్మల్ పట్టణానికి జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బయలు దేరింది. మల్లాపూర్ మండల కేంద్రంలో అకస్మాత్తుగా టైర్లు పేలిపోవడంతో ప్రమాదవశాత్తు డ్రైనేజి లోకి దూసుకెళ్లిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సంజీవ్ చాకచక్యంగా వ్యవహరించారు. హఠాత్పరిణామానికి గురైన బస్సు డ్రైవర్ మురుగుకాలువలోకి పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కాగా డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల అందులో ప్రయాణిస్తున్న 44 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. కాగా ప్రమాద సమాచారం అందుకున్న జగిత్యాల డిపో మేనేజర్ వేముల జగదీష్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రయాణికుల రక్షణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నామని ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని వెల్లడించారు.

# అక్రమాలతో వటవృక్షంగా ఎదిగిన రాఘవేందర్

### షాడో ఎమ్మెల్యేగా ఎదిగి అరాచకాలకు తెర - ఎన్నికేసులు ఉన్నా పట్టించుకోని ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి7:** వనమా కుటుంబం దౌర్జన్యాలకు నిరసనగా అఖిలపక్షం పిలుపుమేరకు కొత్తగూడెం, పాల్వంచలో శక్రవారం బంద్ జరుగు తోంది. పలువురు ప్రజా సంఘాలు, పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. కొత్తగూడెంలో వామపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాజీనామా చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు వనమా రాఘవ అరెస్టుపై హైడ్రామా చోటు చేసుకుంది. రాఘవను అరెస్టు చేయలేదని, ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే రాఘవను అరెస్టు చేశారని, శుక్రవారం కొత్తగూడెం మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగరామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో వనమా రాఘవేందర్ రావు.. ప్రధాన నిందితుడు. కొత్తగూడెం టీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు. రాఘవ దౌర్జన్యాలు, కీచక పర్వాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. దాదాపు 30 ఏళ్ల కిందటే అతని అరాచ కాలు మొదలయ్యాయని స్థానికులు చెబుతున్నారు. 2019లో గెలిచిన నాటి నుంచి నియోజకవర్గంలో పేరుకు వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అయినా పెత్తనం మొత్తం రాఘవేంద్రరావు దేనని, షాడో ఎమ్మెల్యేగా చలామణి అవుతున్నాడన్న విమర్శలు ఉన్నాయి. భూదందాలు, సెటిల్‌మెంట్లు, ప్రైవేట్ పంచా యతీలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరో పణలు ఉన్నాయి. ఏడాది క్రితం నవభారత్ ఏరియాలో భూ ఆక్రమణ క్రమంలో ఓ గిరిజన మహిళపై దాడికి పాల్పడిన సంఘటనలో రాఘవపై కేసు నమోదైంది. ఆ విషయంలో మంత్రి గిరిజన మహిళకు అండగా నిలిచినా.. రాఘవ తన పలుకుబడితో కేసును బుట్టదాఖలు చేయించాడని చెబుతున్నారు. 2021 జూలై 30న ఫైనాన్సియర్ వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకోవడానికి రాఘవ బెదిరింపులే కారణమన్న ఆరోపణలున్నాయి. ఈ ఘటనలో రాఘవపై కేసు నమోదవగా.. అప్పుడు కూడా ఇంటి నుంచి పరారై ముందస్తు బెయిల్‌తో వచ్చాడు. తాజాగా నాగరామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇవి కేవలం వెలుగు చూసిన సంఘటనలు మాత్రమేనని, వెలుగు చూడనివి కోకొల్లలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. 1991లో అప్పటి స్పాంజ్ ఐరన్, నేటి ఎన్ఎండీసీ కర్మాగారం లో యూనియన్ ఎన్నికల సందర్భంలో చర్ల చిట్టయ్య అనే కార్మికుడిని అపహరించి, హత్య చేసి గోదావరి నదిలో పడేశాడన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ కేసులో నిర్దోషిగా బయటపడ్డాడు. ఆనాటి నుంచి అతని అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. తర్వాత 1993లో ఎన్ఎండీసీ సమీపంలో ఓ వ్యక్తికి శిరోముండనం చేయించాడన్న ఆరోపణలు ఉన్నాయి. అదే ఏడాది ఓ అత్యాచారయత్నం కేసులోనూ ఇరుక్కున్నాడు. వాటన్నింటినీ తన రాజకీయ బలంతో వెలుగులోకి రాకుండా చేశాడని చెప్పుకొంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ జరిగినా అతను అడిగిన భూమి ఇచ్చేయా లని.. ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టినా తన, పర భేదం లేకుండా ముడుపులు చెల్లించాల్సిందేనని అంటున్నారు. అధికారులు, మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని ఆరోపిస్తున్నారు. 1996లో పాల్వంచలో పనిచేసిన ఓ పోలీసు భార్యపై అత్యాచారం చేయగా.. అతను ఆత్మహత్య చేసుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. 2013లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడంటూ అప్పటి ఏఎస్పీ భాస్కర్ భూషణ్ రాఘవను అరెస్టు చేసి పలు కేసులు నమోదు చేశారు.

# సిపిఎం కేంద్రకమిటీ సమావేశాలు

### ఎన్నికలు ,కేంద్రప్రభుత్వ విధానాలపై చర్చ

### పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి వెల్లడి

**హైదరాబాద్,జనవరి7:** కేంద్ర కమిటీ సమావేశాల్లో పార్టీ 23వ మహాసభల ముసాయిదా తీర్మానం రూపొందిస్తామని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు.

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఎం కేంద్ర కమిటీ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నట్లు వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కేంద్ర కమిటీ సమా వేశాల్లో చర్చిస్తాం. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపై.. ప్రణాళికలు రూపొందిస్తామని సీతారం ఏచూరి వెల్లడించారు. పార్టీ 23వ మహాసభల ముసాయిదా తీర్మానం రూపొందించి... మహాసభలకు 2 నెలల ముందు డ్రాఫ్ట్ విడుదల చేస్తాం.

సభ్యులు ముసాయిదా తీర్మానంపై సవరణలు పంపొచ్చు. ఏప్రిల్‌లో కేరళలో పార్టీ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సమావేశంలో చర్చించనున్నట్లు సీతారాం ఏచూరి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, త్రిపుర మాజీ సీఎం మానిక్ సర్కార్, ప్రకాష్ కారాట్, బృందా కారాట్, బిమన్ బసు, రామచంద్రన్ పిళ్ళై, సుభాషిణి అలీ, బీవీ రాఘవులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# డెల్టాతో పోలిస్తే ఒమిక్రాన్‌తో ముప్పు తక్కువ

### రెండు విదేశీ అధ్యయనాలు వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి7:** డెల్టా వేరియంట్‌తో పోలిస్తే ఒమిక్రాన్ వేరియంట్‌తో వ్యాధి తీవ్రత తక్కువేనని, ఆస్పత్రిపాలయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తాజాగా మరో రెండు అధ్యయనాల్లో వెల్లడైంది. డెల్టాతో పోలిస్తే ఒమిక్రాన్ వేగంగా వ్యాప్తిచెందినా ఈ వేరియంట్‌తో తీవ్ర అస్వస్థతకు గురవడం, ఆస్పత్రిపాలయ్యే ముప్పు మూడింట రెండువంతులు తక్కువని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ పరిశోధకులు ఆన్‌లైన్‌లో విడుదల చేసిన వర్కింగ్ పేపర్‌లో తెలిపారు. స్కాట్లాండ్‌లో ఈ అధ్యయనాన్ని పరిశోధకులు నిర్వహించారు. ఇక డెల్టా ఇన్ఫెక్షన్స్‌తో పోలిస్తే ఒమిక్రాన్ సోకిన వారిలో ఆస్పత్రిలో చేరే అవకాశం 80 శాతం తక్కువగా ఉందని, ఒకసారి ఆస్పత్రిలో చేరితో తీవ్ర వ్యాధి బారినపడే ముప్పు మాత్రం రెండు వేరియంట్లలో ఒకే విధంగా ఉందని దక్షిణాఫ్రికాలో నిర్వహించిన మరో అధ్యయనపత్రం వెల్లడించింది. స్కాట్లాండ్ అధ్యయనం నవంబర్ 1 నుంచి డిసెంబర్ 19 వరకూ 1,26,511 డెల్టా కేసులు, 23,840 ఒమిక్రాన్ కేసులను పరిశీలించిన మీదట ఈ వివరాలు వెల్లడించింది. డెల్టాతో పోలిస్తే వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న యువతలో ఆస్పత్రిపాలయ్యే ముప్పు మూడింట రెండు వంతులు తగ్గడం ఒమిక్రాన్ అధిక జనాభాపై స్వల్ప ప్రభావం చూపుతుందని వెల్లడిస్తోందని, ఈ అధ్యయనం ఊరట ఇచ్చే అంశాన్ని అందించిందని రోసాలిండ్ ఫ్రాంక్లిన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జేమ్స్ నైస్మిత్ పేర్కొన్నారు.



# గ్రామాలల్లో రైతుబంధు సంబరాలు

**చిగురుమమిడి జనవరి 07 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ క్లస్టరు రైతు-వేదిక లో రైతు-బందు వారోత్సవాల్లో ముఖ్యమంత్రి కి మరియు ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు రైతులు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు-బందు సభ్యులు సాంబారి కొమురయ్య, మండల రైతు-బందు సభ్యులు చెప్యాల నారాయణ రెడ్డి, ఎంపిటీసీ ఏలేటి రవీందర్ రెడ్డి, సహకార సంఘం సభ్యులు భాస్కర రెడ్డి, రామంచ రైతు కో-ఆర్డినేటర్ సిద్దెంకి రాజమల్లు, ముది మాణిక్యం రైతు కో-ఆర్డినేటర్ ముంజ వెంకన్న, ఏఈఓ బొల్లం సౌజన్య, రైతు సభ్యులు జక్కుల బాబు, జక్కుల స్వామి, బండి ప్రతాప్ రెడ్డి, నారాయణ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీనీ 25 రోజుల తర్వాత శుక్రవారం లెక్కింపు. ఆదాయం రూ. 55,16,070, బంగారం 11 గ్రాములు, వెండి 2 కిలో 750 గ్రాములు, కరెన్సీ నోట్లు 42 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు



ఎమ్మెల్సీగా నియమితులైన మధుసూదనా చారిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. వెంట టీవీ సూర్యం, యూత్ ప్రెసిడెంట్ గిరి పాల్గొన్నారు

## పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని

# మున్సిపల్ చైర్పర్సన్‌కు వినతి

**జగిత్యాల జనవరి 07 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ఫోర్ట్ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ స్కూల్ యాజమాన్యం శుక్రవారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ ను వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రహరీగోడ, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు అందించడానికి ఓ నల్ల కలెక్షన్



ఏర్పాటు చేయాలని ఏర్పడటానికి విన్నవించారు. అనంతరం సానుకూలంగా స్పందించిన చైర్పర్సన్ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని త్వరలోనే స్వయంగా పాఠశాల కు వచ్చి సమస్యలు పరిష్కరిషనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు వోల్లెం మల్లేశం, అస్గర్ మహమ్మద్ ఖాన్, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ ఏజాజ్, సమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

**కరీంనగర్ జనవరి 07 (ప్రజామంటలు):** కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్ లో పూడురు (ఆరేపల్లి) కి చెందిన బండారి లావణ్య-మహేందర్ ల కొడుకు అధోక్షజ 5వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అనాథ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోదల రంజిత్ కుమార్, వృద్ధాశ్రమం నిర్వాహకులు వీర మాధవ్, ములస్థం శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com